శ్రీ

సూర్యశతకము

(మయూరమహాకవి సంస్కృత మూలమునకు తెలుగు అనువాదము)

మహాకవి దాసు శ్రీరాములు



:: ప్రకాశకులు ::

మహాకవి దాసు శ్రీరాములు స్మారక సమితి

3-4-885/A, బర్కత్‌పురా, హైద్రాబాదు-27.

శ్రీ

సూర్యశతకము

(మయూరమహాకవి సంస్కృత మూలమునకు తెలుగు అనువాదము)

మహాకవి దాసు శ్రీరాములు

:: ప్రకాశకులు ::

మహాకవి దాసు శ్రీరాములు స్మారక సమితి

3-4-885/A, బర్కత్‌పురా, హైద్రాబాదు-27.

ప్రథమ ముద్రణ - 1902

ద్వితీయ ముద్రణ - 1979

300 ప్రతులు.

సర్వస్వామ్యసంకలితము

ప్రతులకు :

మహాకవి దాసు శ్రీరాములు స్మారక సమితి

వాణీసదనము 3-4-8[illegible]5/A,

బర్కత్‌పురా, హైదరాబాదు-27.

వెల : రూ. **4-00**

ముద్రణ :

శ్రీ మాధవి ఆర్ట్ ప్రింటర్స్,

కుత్బిగుడ, హైదరాబాదు - 27.



మహాకవి దాసు శ్రీరాములు

1846—1908.

నివేదనము

గ్రంథకర్త శ్రీ దాసు శ్రీరాములుగారు క్రీ. శ. 19వ శతాబ్ది ఉత్తరార్ధమున తెలుగుదేశమున జీవించి, ఆంధ్రసాహిత్యమును తమ అమూల్యమైన రచనలచే అలంకరించిన మహాకవి. శ్రీరామకవి కవితావ్యవసాయము శ్రీనాథకవివలె పంద్రెండవయేటనే ప్రారంభమైనది. శతకములు, ప్రబంధములు, పురాణములు, నాటకములు, శాస్త్రగ్రంథములు - ఇట్లెన్నో ప్రక్రియలలో వారు రచనలు గావించియుండిరి. శ్రీరామకవీంద్రుల కృతు లిప్పుడు పాఠకలోకమున కందుబాటులో లేవు. వానిని పునర్ముద్రించి ప్రజల కందించు దృష్టితో, దాసు వంశమునందు జన్మించి ఆ మహాకవియశస్సును వారసత్వముగా ననుభవించుచున్న మేమందరము కలిసి "మహాకవి దాసు శ్రీరాములు స్మారకసమితి"ని హైదరాబాదులో 1973 వ సం॥ డిసెంబరునెలలో స్థాపించితిమి.

మా ప్రచురణ కార్యక్రమములో మొదటిది తెలుగువారి నాటి యాచార వ్యవహారములను దెలియుట కుపకరించు పద్యగ్రంథము "తెలుగు నాడు." రెండవది వారి వచనకృతి "అభినవ గద్యప్రబంధము." ఈ గ్రంథము విశ్వవిద్యాలయపరీక్షలకొఱకే ప్రత్యేకముగా రచితమైనను, ఆ కాలమునందలి వచన గ్రంథ రచనావిధానము ననుసరించి విద్యార్థులకేగాక విద్వాంసులకుగూడ నుపయుక్తమగునట్లు రచింపబడినది. తదుపరి వారి జయంతిసంచిక 1975 లో ప్రఖ్యాతరచయితల వ్యాసములతో 'ప్రపంచ తెలుగుమహాసభల' సందర్భములో ప్రచురించితిమి. ఆంధ్రదేశములో అనన్యమైన ప్రాశస్త్యము పొంది గ్రంథకర్తకు 'మహాకవి' యను బిరుదమును సమకూర్చిన "శ్రీ దేవీభాగవతము"ను గతసంవత్సరము ముద్రించి ప్రచురించగల్గిన సుకృతము మా సమితికి కలిగినది.

మయూరకవి సంస్కృతమున రచించిన సూర్యశతకము తెలుగు అనువాదము శ్రీరాములుగారు గావించి, 1902 సం॥లో ప్రచురించిరి. కళాప్రపూర్ణ శ్రీ నిడుదవోలు వేంకటరావుగారు వ్రాసి యిచ్చిన తాత్పర్యసహితముగా ఈ పర్యాయము సూర్యశతకమును ప్రచురించుచున్నాము. పద్యములకు సులభశైలిలో తాత్పర్యము వ్రాసి యిచ్చినందుకు వారికి మా సమితి కృతజ్ఞతలు. ఈగ్రంథమున ముద్రణాస్ఖాలిత్యములు లేకుండునటుల సరిచూచిన డాక్టరు జి.వి. సుబ్రహ్మణ్యంగారికి మా కృతజ్ఞతాభివందనములు.

హైద్రాబాద్ — దాసు పద్మనాభరావు

17-10-1979 — అధ్యక్షుడు

మహాకవి దాసు శ్రీరాములు స్మారకసమితి.

పీఠిక

ఈ ఆంధ్ర సూర్యశతకమునకు మూలము సంస్కృతమున మయూర మహాకవి రచించిన సూర్యస్తుతి పరమగు శతకము.[1] అతిభయంకర మగు కుష్ఠ రోగముచే, దేహ మవసియున్న సమయమున ననవద్యమగు భక్తిప్రపత్తులతో సూర్యుని స్తుతించి, తనరోగమును బాపుకొనిన మయూరుడు, కవిత్వము నకు దింత మహత్త్వ మున్నదని ప్రథమముగా లోకమునకు చాటినాడు-ఆతడు క్రీ. శ. 620 ప్రాంతమువాడు-ఈ పదమూడు శతాబ్దులనుండియు, సంస్కృత సాహితీ ప్రపంచమున-నాడును నేడును ప్రసిద్ధుడై యున్నవాడు.

మయూర కవివాగ్గుంభన మతిప్రౌఢమైనది - ఈ సూర్యశతకము కావ్య ప్రశస్తిని బడసినది- ఆనందవర్ధనుడు మొదలుగా నాలంకారికు లెల్లరును దీని నుండి యుదాహరించిరి. దీనికి, పదునాలుగు వ్యాఖ్య లున్న వన్నచో దీని విశిష్టత తేటపడగలదు-ఇది ఖండాంతర భాషలలోను పరివర్తిత మైనది.

భారత వర్షమున, తక్కిన ప్రాంతముల కన్న ఆంధ్రదేశమున నీ సూర్యశతకము ప్రచుర ప్రచారము బడసినది. దీని వ్యాఖ్యాతలలో ముప్వు రాంధ్రులు- దీనిని ననుసరించి, సంస్కృతమున - వారణాసి ధర్మసూరి, లింగ కవి, చదలువాడ సుందరరామ శాస్త్రి-స్రగ్ధరావృత్తములతో శతకములు రచిం చిరి. సుప్రసిద్ధాంధ్ర దేశీయాలంకారికుడు- జగన్నాథ పండితరాయలు-సుధాల హరి దీనిననుసరించి స్రగ్ధరలలోనే రచించెను.

సూర్యశతకము - తెలుగు కవులు

మయూర కవి సూర్యశతకమును తొలుత తెలుగువారికి పరిచయము చేసినవాడు శ్రీనాథమహాకవి. అతడు కాశీఖండమున 15 శ్లోకములను నాంధ్రీక

---

1. మయూరుని గూర్చి ఆతని సూర్యశతకమును గూర్చి విపుల మగు పరిశోధనచేసి, "మయూరమహాకవి-ఆంధ్రవాఙ్మయము." అను గ్రంథము రచించితిని. అది ముద్రితము కావలసి యున్నది.

రించినాడు-భీమఖండమున శివరాత్రి మాహాత్మ్యమున మరి రెండు శ్లోకములను తెనుగు చేసినాడు. విశేష మేమనగా, సంస్కృతమున, మయూరకవి రచన యెంత ప్రౌఢమో, తెలుగున శ్రీనాథమహాకవి రచన - అంత ప్రౌఢముగా సాగినది.

సంపూర్ణానువాదములు

అద్యతన కాలమున - క్రీ. శ. 1893 నుండియు తెలుగున సంపూర్ణానువాదములు ప్రారంభమైనవి. ఈ క్రిందివారి యనువాదములు లభ్యమగుచున్నవి

1. ఆకుండి వ్యాసమూర్తి శాస్త్రి-గారు(1893)
2. వడ్డాది సుబ్బారాయుడుగారు-(1899)
3. దాసు శ్రీరాములుగారు
4. యామిజాల పద్మనాభస్వామిగారు
5. చదలువాడ జయరామ శాస్త్రిగారు
6. నేమాని సూర్యప్రకాశకవిగారు

పై వానిలో మూడవది యగు-దాసు శ్రీరామ కవీంద్రుని యనువాద విధానమును గూర్చి యీ పీఠికలో వివరించుచున్నాను.

ఈ యనువాదము క్రీ.శ. 1902లో ప్రకటితమైనది కాబట్టి సూర్యశతకానువాదములలో మూడవది. శ్రీరామకవిగారును, పై రెండనువాదములు పరిశీలించియే, తాము తిరిగి దీని ననువదించుటకు పూనుకొనిరి. వ్యాసమూర్తి శాస్త్రిగారు, గొప్ప సంస్కృతపండితులగుటచే, వారియనువాదము తెనుగు కాకపోయినది-వడ్డాది సుబ్బారాయడు గారు, సహజముగా కవులగుటచేత, సంస్కృత మూలమున గల గంభీరార్థములు తెలుగులోనికి రాలేదు-అందువలన శ్రీరామ కవిగారు సూర్యశతకమే గాక, వ్యాఖ్యానములను పరిశీలించి-మయూర కవి కృతిని-పూర్వరీతిగా-

అనువాదములు గాక-

తెనుగు గావించిరి.

మహా గంభీరమైన మయూరకవి భావములను తెలుగువారికి తేటతెల్లము గావించిన యశస్సు, మయూర శతకానువాదకులలో నొక్క శ్రీరాములు గారికే దక్కినది. వా రెట్లు మూలశ్లోకములను తెలుగుచేసినారో చూపుటకు ప్రథమ శ్లోకానువాదములను నిచ్చుచున్నాను.

"జంభారాతీభకుంభోద్భవ దధతం సాంద్రసిందూరరేణుం
రక్తస్సిక్తా ఇవౌఘైరుదయ గిరితటే ధాతుధారాద్రవస్య
ఆయాంత్యాతుల్య కాలం కమలవనరుచే వారుణావిభూత్యై
ర్భూయాసుర్భానయంతో భువన మభినవాభానవో భానవీయాః"

వసురాయడు :

శ్రీజంభారికరీంద్ర కుంభయుగళీ సిందూర శుంభద్రజో
రాజవ్యాప్తినొ, ప్రాగహార్యతట నిర్యద్ధాతు ధారాద్రవ
స్రాజస్సార్ద్రితనో, సరోద్గమ సరోజాభాప్తినో పొల్చు తత్
భ్రాజన్నవ్యజగద్విభాసి ఘృణు వైశ్వర్యంబు మీ కిచ్చుతన్.

తూర్పుదిక్కున కధిపతియగు ఇంద్రునియైరావతము కుంభముల నుంచిన సిందూర రేణువులవలెను, ఉదయగిరి నుండి స్రవించుచున్న జేగురు ధారల వలెను, కమలవనము నుండి ప్రకాశమానమగు శోణకాంతివలెను నొప్పు నెఱ్ఱనైన సూర్యకిరణములు మీకు శ్రేయస్సుల నిచ్చుగాక - అని తాత్పర్యము.

పై వసురాయనిపద్యమంతయు సంస్కృతభాషామయము- మూలమువలె మనకు తెలుగులో నున్నను నర్థము కాదు - అర్థము కాకపోవుట సరికదా, మూలముకన్న కొన్నియధికముగా, నర్థస్ఫోరకముగాని పదములు యతిప్రాస నిర్బంధమువలన ప్రయుక్తము లైనవి.

వ్యాసమూర్తి శాస్త్రి గారు :

చ. తొలుదెస హస్తికుంభములఁ దొరపుఁజెందిరపుం బ్రజంబునన్
బలె నుదయాద్రి సానువుల భాసిలు జేగురు టేటివెల్లువన్
బలె నపు డొప్పు నంబుజనిభంబలె నెఱ్ఱని డాలుమీఱు వే
వెలుఁగు వెలుంగు మీకు శుభవృద్ధి నిరామయసిద్ధిఁ జేయుతన్.

ఇందు తెలుగు పదము లున్నను - మూలమున నున్న పదస్వారస్యము లేదు. మూలమున జంభారాతిభకుంభము ప్రత్యేకముగా ప్రారంభముననే చెప్పబడినది - ఆపద విశిష్టత యిందు లేదు — 'తొలు దెసహత్తి' కుంభము-అనగా తూర్పుదిక్కున గల యేనుగ - అని యర్థము వచ్చును - కాని జంభా రాతిని తొలుత తెలుపుటలో విశేషమున్నది. అతడు తూర్పుదిక్కున కధిపతి-స్వర్గమునకు నధిపతి-అతడు - సూర్యుని వలె ప్రాతఃకాలమున నైరావతము నెక్కి బయలువెడలును— ఐరావతము తెల్లనిదికావున సిందూరరేఖలు స్పష్టముగా భాసించును-ఇంద్రుడు సూర్యునివలె వైదిక వాఙ్మయమున ప్రస్తుతుడు-కవిత సులక్షణముగా నున్నదిగాని సరసముగా లేదు. ప్రస్తుతానువాదము - చూడుడు.

శా. జేజేరాయని కుంభి కుంభగతమౌ సిందూరముల్ తాల్చియో
యోజం జేగురుకాంతు లయ్యుదయ శైలోపాంతమం దంటియో
రాజీవప్రభ లేకకాలమున ప్రారంభించియో యెట్టినై
తేజుల్ గ్రమ్ము నవార్కభాను లిడు నెంతే మీకు నైశ్వర్యముల్.

ఇందు మూలమునందలి ప్రతిపదము తెలుగులో నర్థస్ఫురణతో నిలిచి, మనకు మూలశ్లోక భావము చక్కగా వివృతమై స్వతంత్ర రచనవలె భాసిల్లుచున్నది. మన ప్రాచీన కవులు సంస్కృత శ్లోకానువాదము చేసినప్పు డే పద్ధతి నవలంబించి, దానిని 'తెనుగు'గా చేసిరో శ్రీరాములుగారు నాపథకమునే యనుసరించిరి.

పై పద్యమువలన - శ్రీరాములుగారి యనువాదమున

1. ప్రథమ విశిష్టత- తెనుగు దనము.

2. రెండవది - భావవివృతి

మూలమున శ్లేషాద్యలంకారములతో నున్న భావములను తెలుగున విశదము చేయుట యిందలి మఱియొక విశేషము-ఈ సందర్భమున వ్యాసమూర్తి శాస్త్రిగారి, శ్రీరామ కవిగారి యనువాద విధానములను చూపిన పై యనువాదరీతి స్పష్టపడును.

దత్తానందాః ప్రజానాం సముచిత సమయాకృష్టసృష్టైః పయోభిః
పూర్వాహ్ణే విప్రకీర్ణా దిశిదిశి విరమ త్యహ్ని సంహారభాజః
దీప్తాంశోర్దీర్ఘ దుఃఖ ప్రభవభయభయోదన్వ దుత్తార నావో
గావోవః పావనానాం పరమ పరిమితాం ప్రీతి ముత్పాదయంతు.

ఈ శ్లోకమున శ్లేషోపమ.

సూర్యకిరణ పక్షము	ధేనుపరము
పయోభిః—జలము	పాలు
సముచిత సమయం-ప్రాతఃకాలము	వర్షాదికాలములయందు
పూర్వాహ్ణే విప్రకీర్ణా-మధ్యాహ్నమున చెదరిపోవును	మధ్యాహ్నము మేతకు బోవును
సంహారభాజః-ఉపసంహృతి బొందును	సాయంకాలము ఇండ్లకు చేరుకొనును.

సూర్యకిరణములు ప్రాతఃకాలమున జలాదికములనిచ్చి, మధ్యాహ్నమున వ్యాపించి, సాయంకాలమున అస్తమించును.

గోవులు ప్రొద్దుట పాలిచ్చి, మేతకుపోయి సాయంకాలము తిరిగివచ్చును. సూర్యకిరణ కాంతివలన దేవతాపరమైన కర్మల నాచరించి సంసార క్లేశము నుండి నరులు విముక్తులగుదురు.

ఆవుపాలవలన దైవవిహితకర్మలను చేసి నరులు ముక్తిమార్గమును పొందుదురు.

దీనికి వ్యాసమూర్తి శాస్త్రిగారి యాంధ్రీకరణము చూడుడు.

మ. సమయాకృష్ట విసృష్ట పుష్కల పయస్సంప్రీతాత్మ ప్రజ
మ్మమితాఘ ప్రభవర్ధ్వవార్ధి కలమున న్పాగించత్సవిత్రోధిరా
జము ప్రాహ్ణ ప్రతిదిక్ప్రకీర్ణము పునస్సాయం నివృత్తమ్ము గో
సమజ మర్కజ మిచ్చు మీ కమిత హర్షశ్రీ ప్రకర్షమ్ములన్.

ఇందు మూలపదములే యుండి-మూలశ్లోకమువలెనే యున్నది-అనువాద మని తెల్పుటకు, యతిప్రాసలక్షణములు గలవు-దీని వలన మనకు మూలశ్లోకభావ మర్థము కాలేదు సరిగదా; తెలుగు పద్యమునకు వ్యాఖ్యానము కావలయును. శ్రీరామకవిగారెంత సులభసుందరముగా దీనిని తెనుగుచేసిరో చూడుడు.

ఉ. కాలమునుం బయస్సులను గాంచి యొసంగి ప్రజాసుఖం బిడున్
జాలఁ జరించు ప్రొద్దుట, నిశన్ విరమించును, దీర్ఘ దుఃఖజం
బాలభవాబ్ధి కోడలు సుమీ రవి గోవులు భవ్యపావన
త్వాలము లివ్వి మీకుఁ బరమాధిక తుష్టిని పుష్టి నిచ్చుతన్. 9 ప.

ఇందు 'రవిగోవులు' అనుట యెంతో చక్కగా నున్నది - రవిగోవులు సూర్యకిరణములు - సూర్యుని గోవులు ధేనువులు అను అర్థద్వయ మప్రయత్నముగా లభించుచున్నది. 'దీర్ఘదుఃఖ ప్రభవభవ భయోదన్వ దుత్తారనావో' అను మూలమునకు రెండు పక్షములు.

"దీర్ఘదుఃఖ జ-బాలభవాబ్ధి కోడలు సుమీ రవిగోవు లనుట యత్యంతము నన్వర్థమై మనోహరముగా నున్నది. మూలమున శ్లేషోపమాలంకారము గలదు. ఈ యనువాదమున కూడ అలంకారము లేకపోలేదు. అందలి శ్లేషోపమ యిందు రూపకాలంకారమైనది. ఇది శ్రీరామ కవిగారి అలంకారశాస్త్ర పరిజ్ఞానమును వ్యక్తపఱచును.

3. పద ప్రయోగ నైపుణ్యము.

తత్సమపదములను ప్రయోగింపక, తిక్కనవలె, యలతి యలతి తెలుగు పదములతో మూలభావమును వెల్లడి సేయుట యిందు చాలగా గలదు.

మూర్ధ్న్యద్రేర్ధాతురాగః తరుషు కిసలయో విద్రుమౌఘ స్సముద్రే
దిఙ్మాతంగోత్తమాంగే ష్వభినవ నిహితస్సాంద్ర సిందూర రేణుః
సీమ్ని వ్యోమ్నశ్చ హేమ్నస్సుర శిఖరి భువో జాయతే యః ప్రకాశః
శోణిమ్నా సౌ ఖరాంశో రుషసి దిశతు కశ్శర్మ శోభైకదేశః. 41 శ్లో.

కొండలయందు జేగురులు, చెట్లకు చిగుళ్ళు, సంద్రమున పగడములు, దిగ్గజమున సిందూరములు-నై మేరుపర్వతమునకు నెఱ్ఱదనము కలిగించు బాల సూర్య కిరణములు మీకు శ్రేయస్సు ప్రసాదించును.

దీనికి వ్యాసమూర్తి శాస్త్రిగారి తెనుగు సేత.

మ. జలధి న్విద్రుమముల్, ద్రుమాళిఁ జివురుల్ శైలంబునం జేవురుల్
బలభిత్కుంభిశిరంబులం దభినవ ప్రత్యగ్ర సిందూర ధూ

ఖలు వింటన్వరు వింటిపైఁడి తళుకుల్ శోణద్యుతిన్ భాను దీ
ప్తిలవంబుల్ వఱువాత నేవలి భవత్ప్రీత్యావహం బయ్యెడిన్.

ఇందు వృత్తము పెద్దది యగుటచే, యతిప్రాసావసర పదప్రయోగము చేయబడినది-మూలమున "హేమ్నస్సర శిఖరి" అనగా మేరుపర్వతము-శాస్త్రి గారి తెలుగులో-"హరువింటి పైఁడి తళుకులు" అని కలదు-ఇట హరువిల్లు అనగా మేరువని యర్థము చేసికోవలెను - త్రిపురాసుర సంహారమున మేరువు శివుని విల్లు-పదము ప్రయుక్తమైనపుడు ప్రసిద్ధార్థము వెంటనే స్ఫురింప వలెను-ఇం దట్లులేదు-పాఠకులకు పద్యభావము సుగమము గాదు-శ్రీరామ కవి గారు దీనిలోని భావమును చంపకమాలలో నెంత చక్కఁగా నిమిడ్చినారో చూడుడు.

చ. మలలకు మీఁది జేగురులు, మ్రాఁకులయందుఁ జివుళ్ళు వార్థి చా
యలఁ బగడంబులున్ దెసల హత్తుల నెత్తులఁ జెందిరంపుఁ బూఁ
తలు దివిమేరుశైలభువిఁ దప్తసువర్ణములైన సూర్య ర
శ్మ్మ ఉదయ కాలశోణములు సొంపుల నింపుల మీకు నింపుతన్.

ఇంకొక యుదాహరణ.

"జ్యోత్స్నాంశాకర్ష పాండుద్యుతితిమిరమషీశేషకల్మాష మీష
జ్జృంభోద్భూతేన పింగం సరసిజరజసా సంధ్యయా శోణశోచిః
ప్రాతః ప్రారంభకాలే సకలజగ మివ చ్చిత్ర మున్మీలయంతీ
కాంతిస్తీక్ష్ణత్విషోక్ష్ణాం ముదమపనయతాత్తూలికేవాతులాం వః.26 శ్లో.

తఱిపి వెన్నెలలోని తెలుపు, మిగిలిన చీకటియందు నలుపు తమ్మిమొగ్గల పుప్పొడి పచ్చవర్ణము - పొడుపు సంజయందలి ఎఱ్ఱ రంగు కలిపి చిత్రము వ్రాయు తూలికవలె నున్న-లేతయెండ మీకు సిరు లిచ్చును.

దీనికి శ్రీరామకవిగారు -

చ. తెల్ల తెలఁ బాఱు వెన్నెలద్యుతిన్ రవచీకటి నల్లనల్లఁగాఁ
బలుచని తమ్మి పుప్పొడిని పచ్చదనంబునఁ బ్రొద్దుపొద్దునం
గలనను గెంపుఁదాయల జగంబులఁ జిత్తరువ్రాసినట్టి మే
ల్కల మగు భానుదీప్తి యతుల ప్రమదం బిడు మీఁదు చూడ్కికిన్.

ఇచట చిత్తరువు లేఖనమున్నది గాన దాని యుపకరణము తూలిక - కుంచె మూలమున తూలికా శబ్దమే యున్నది. గాని కవిగారు "కలము" అని వాడినారు. ఇది సరికాదని పైకి తోచవచ్చును కాని సరియైనదే. తూలిక యనగా కలము అను నర్థము గలదు.

సూర్యరాయాంధ్ర నిఘంటువు 3 వ సంపుటము పుట 924.

తూలిక. సం వి. ఆ.స్త్రీ. నా చిత్తరు వ్రాసెడు కుంచె.... 3 వ్రాసెడు కలము.

4. మూలశబ్దానుసరణము.

సూర్యశతకమునందలి మూలభావములను తాత్పర్య రూపమున తెలుగు చేయుటయేకాక నచ్చటచ్చట శబ్దానుసరణము గావించి యున్నారు. మూలమున వృత్త్యనుప్రాసము గల శ్లోకములు గలవు. ఈ యలంకారమును శ్రీరామకవి గారు పాటించియే యున్నారు.

వ్యగ్రైః రగ్ర్యగ్రహౌఘ గ్రసన గురుభరై రోహ్న, సమగ్రైః రుదగ్రైః
ప్రత్యగ్రైః రీషదుగ్రైః రుదయగిరిగతో గోగణై ర్గౌరయన్గామ్
ఉద్గాఢార్చి ర్విలీనామర నగర నగగ్రావ గర్భామివాహ్నా
మఽగ్రేయోఽగ్రే విధత్తే గ్లపయతు గహనం సఽగ్రహ గ్రామణీర్వః. 96 శ్లో.

వ్యగ్రము లగ్ర్య సుగ్రహ భహారి గురుల్ సముదగ్రలీలఁ బ్ర
త్యగ్రము లీషదుగ్రములు నౌ నురుగోవుల గోవుగౌరతా
భాగ్రతిఁ బ్రాగ్గిరి న్నిలిచి పాఱ్చి సరాగసురాగగాదినం
బగ్రమునందు జేసెడి గ్రహాగ్రణి మీకగు నగ్రగస్థితిన్.

5. ప్రసన్న రచన.

ఈ సూర్యశతకానువాద మంతయు ప్రసన్న రచన కుదాహరణమే- అయినను, మూలగంభీర భావములను తెనుగువారి కెంత సులభగ్రాహ్యమగు నట్లు శ్రీరామకవిగారు రచియించినారో తెలుపుటకు మఱికొన్ని యుదాహరణము లిచ్చుచున్నాను.

కిరణ వర్ణనము

నోజన్వాన్ జన్మభూమిః నతదురభువో బాంధవాః కౌస్తుభార్యాః
పాణౌ పద్మనయాస్యా నచనరకరిపూరస్థలీ వాసవేశ్మః
తేజోరూపాపరైవ త్రిషు భువనతలే ష్వాదధానాం వ్యవస్థా
సా శ్రీ శ్రేయాంసి దిశ్యాదశిశిరమహసో మండలాగ్రోద్గతా వః

ఉ. పుట్టదు సంద్రమం దచట బుట్టిన కౌస్తుభ ముఖ్యవస్తువుల్
చుట్టలుగావు పద్మమును జూదము చేతుల విష్ణు వక్షమున్
ముట్టదు లాలిదే వెలుఁగు ముజ్జగమందు వ్యవస్థ లేర్పడన్
బుట్టెను మండలాగ్రమునఁ బూషన కా సిరి మీకు మేలిడున్. 48 ప.

అశ్వ వర్ణనము

ధున్వంతో నీరదాళీః నిజరుచిరచిరాః పార్శ్వయో పక్షతుల్యా
స్తాలూత్తానైః ఖలీనై ఖచితరుచా శ్చ్యోతతా లోహితేన
ఉడ్డీయేవ వ్రజంతో వియతి జనవశా దర్కవాహా క్రియాసః
క్షేమం హేమాద్రిహృద్యద్రుమశిఖరశిరశ్శ్రేణి శాఖాశుకావః. 49 శ్లో.

చ. తమరుచిచేత పచ్చనగు తట్ల మొగుళ్ళను తొక్కు లొప్పఁగ
శ్మములను లాగ నెత్తురులు లేచిన నోళ్ళను ముక్కు లొప్ప వ్యో
మమునను దుఱ్ఱు మంచు వడిఁ బాఱు సుమేరుశిఖాగచారి కీ
రము లన నొప్పు సూర్యుని గుఱాలు వరాలు సరాలు మీ కిడున్. 49 ప.

అనూరు వర్ణనము

పౌరస్త్యస్తోయదర్తో పవన ఇవ పతన్ పావకస్యే వధూమో
విశ్వస్యేవాదిసర్గః ప్రణవ ఇవ పరం పావనో వేదరాశేః
సంధ్యానృత్తోత్సవేచ్ఛో రివ మదనరిపు ర్నంది నాందీనినాదః
సౌరస్యాగ్రేసుఖం తో వితరతు వినతానందన స్యందనస్య. 55 శ్లో.

ఉ. వానకుఁ దూర్పుగాలివలెఁ బావకకీలకు ధూమమట్లు లో
కానకు నాదిసృష్టి గతిగా శ్రుతిరాశికి నోంకృతి స్థితిన్
భానుని గ్రుంకునందు నటనం బిడు శూలికి నంది నాందిగా
నై నళినాప్తు తే ర్నడపు న వ్వినతాత్మజుఁ డేలు మిమ్ములన్. 55 ప.

ర థ వ ర్ణ న ము

నేతుంనా కాలయానా మనిళ ముపయతాం పద్ధతిః పంక్తిరేవ
క్షోదో నక్షత్రరాశే రకృశరయమిళ చ్చక్రపిష్టస్య ధూళిః
హేషాహ్రాదో హరీణాం సురశిఖరిదరీః పూరయ న్నేమినాదో
యస్యావ్యాత్తీవ్రభానో స దివి భువి యథా వ్యక్తచిహ్నోరథోవః. 69శ్లో.

ఉ. మ్రొక్కగవచ్చు దేవగణముఖ్యుల చాలది త్రోవ గాఁగ నా
చుక్కలు చక్రఘట్టనను జూర్ణముగా నది దుమ్ముగాఁగ బల్
నెక్కొను వాజిహేష దివి నిండిన నేమి రవంబు గాఁగ మి
న్న కుతలంబు బోలఁగ నొనర్చిన యర్కురథంబు మీ కగున్. 69ప.

మ ం డ ల వ ర్ణ న ము

చక్షుర్దక్ష ద్విషోయం న తు దహతి పరం పూరయత్యేవ కామం
నాస్తం జుష్టం మరుద్భిర్యదిహని యామినా యానపాత్రం భవాబ్ధే
య ద్వీతశ్రాంతి శశ్వత్ భ్రమతి జగతాం భ్రాంతిమత్ భ్రాంతిహన్త్రి
బ్రధ్నస్యావ్యా ద్విరుద్ధక్రియ మపి విహితాధాయి తన్మండలంవః. 80శ్లో.

చ. పురహరునేత్ర మయ్యు నెఱపు న్నిరవద్యతఁ గామపూర్తి సం
సరణ సముద్రనావ యయి జౌకదు గాలికి నెల్ల వేళలం
దిరిగియు నశ్రమంబు జగతిం భ్రమనాశి విరుద్ధకార్యమై
సరసము సూర్యమండలము శాశ్వతసౌఖ్యము మీకు నిచ్చుతన్. 80 ప.

ర వి వ ర్ణ న ము

దేవః కిం బాంధవస్స్యాత్ ప్రియ సుహృదథవాచార్య ఆహోస్విదర్యో
రక్షా చక్షుర్నిదీపో గురుయుత జనకం జీవితం బీజమోజః
ఏవం నిర్ధీయతే యః కి మపి న జగతాం సర్వదా సర్వదోసౌ
సర్వాకారోపకారీ దిశతు దశశతాభీశు రభ్యర్హితం వః. 100 శ్లో.

ఉ. చుట్టము పక్కముం గురువు చూపును గాపును జ్ఞాని జ్యోతియున్
పట్టగు ప్రాణదాతయును భ్రాతయు తల్లియుఁ దండ్రియున్ సదా
పెట్టని కోటయై సకల పృథ్వికి నన్నము నీళ్ళు నిచ్చుచున్
దిట్టపు వెల్గులం దనరు దేవుడు మీ కిడు వాంఛితంబులన్. 100 ప.

పై యుదాహృతుల వలన శ్రీరామకవిగా రెంత తెనుగుదనముతో దీని ననువదించిరో తెలియగలదు.

యతి, పద ప్రయోగములు

శ్రీరామకవిగారు మహాకవులే గాక, ప్రాచీన మహాకావ్యలక్ష్య లక్షణ పరిజ్ఞానము గల మహావిద్వాంసులు. వారి దేవీభాగవత పీఠికలో, వ్యాకరణచ్ఛందో విశేషముల నెన్నింటినో వివరించినారు.

య తు లు

ఇందు వా రుపయోగించిన కొన్ని యతులు చూడుడు.

జ్ఞ - క యతి - కనురుచివంటి భాస్కరుడు జ్ఞానదయాదుల మీకు నిచ్చుతన్. 24 ప.

మ - వ యతి - దీవుల వెలిగించు దీపము మిమున్ రవిదీప్తి సుఖింపఁజేయుతన్ 28 ప.

మహిమ దహించు నర్యముని వార్వపుబంతి శుభంబు మీకిడున్ 47 ప.

ద్వారశబ్దమున కచ్చుతో యతి.

అప్పకవీయమున నొకటే యుదాహరణ మీయబడినది.

"ద్వారమునం దడంగ నరుణాఖ్యుఁ డదల్చిన. 48 ప.

"అమరిన పెద్ద చక్కలకు ద్వారనగంబులు." 70 ప.

ప ద ము లు

1. ధోరము — ప్రా. తెలుగుతోరము - శ్రీరామకవిగారు ప్రాకృత పదమునే వాడినారు. 'కంకణధోరము గట్టి' 47 ప.

2. జలిది — జల్దీ — అన్యదేశ్యము — త్వరగా.
"ఛలో ఛలో జలిది" 61 ప.

3. సుధాభుక్కులు — సుధా భుక్కులు - అని వ్రాసెను.
పదస్వరూప నిర్ధారణ. 61 ప.

4. ప్రప్రీతుఁడు - ఉపసర్గ సంవిధానము - ఉపసర్గ సంవిధానము శ్రీనాథు నికి మాత్రమే గలదు. తిరిగి శ్రీరామకవిగారికి మాత్రమే గలదు. అందువలననే చెళ్ళపిళ్ళవారు శ్రీరామకవిగారిని "అపర శ్రీనాథుడు" అని ప్రశంసించినారు.

మూలము — వివరణ

సంస్కృత సూర్యశతకమున నూఱు శ్లోకములు గలవు. అవి అన్నియు స్రగ్ధరావృత్తములు.

ఈ శతకమున : కిరణవర్ణనము 43, అశ్వవర్ణనము 6, అనూరు వర్ణ నము 12, రథవర్ణనము 11, మండలవర్ణనము 8, సూర్యవర్ణనము 20 శ్లోక ములు గలవు.

ఈ స్రగ్ధరావృత్తము లన్నియు, ఆశీస్సు అంతముగా గలవి. అనగా ప్రతి శ్లోకమును మీకు శ్రేయము ప్రసాదించుగాత ! అన్న ఆశీస్సుతో ముగి యును. ఇందువలన తెలుగుపద్యములును ఆశీస్సులతో నుండును.

ఇంకను చెప్పవలసిన వనేకము లున్నను గ్రంథవిస్తరభీతిని విరమించితిని.

శ్రీరామకవిగారి సూర్యశతకానువాదము తెలుగుసీమలో వ్యాప్తిని బడయు గాక !

- నిడుదవోలు వేంకటరావు

శ్రీరస్తు

శ్రీ సూర్యనారాయణ పరబ్రహ్మణే నమః.

శ్రీ సూ ర్య శ త క ము

:: అ వ తా రి క ::

ఉ. శ్రీపతి శాంకరీపతి శచీపతి వాక్పతి నాకలోక సే
నాపతి సుస్వధాపతి వనాటపతి ప్రతికూలకార్య వా
ర్తాపతి గూఢపాత్పతి పతంగపతి ప్రముఖాఖిలైక ర
క్షాపతుల న్మదిం గని త్విషాంపతిఁ బ్రస్తుతి సేయఁబూనితిన్. 1

చ. కలుగు తెలుంగుకబ్బములు కట్టడిమందలు మంద లిన్ని వం
దలను గణింప శక్య మగునా ? యిక నందుల కేమి యందులో
లలితపదార్థవిస్ఫురణలం దనియించు పరోపకార మా
న్యులు పదివేల కొక్కఁడుగ నుందును పాత్రులు వారు ప్రస్తుతిన్. 2

శా. ఔరా ! నోరు రసంబు లూరు పద మాహా ! కోటికిన్ తీరు మ
జ్జారే ! రచ్చలఁ జేరుఁ జేరనుచు నిచ్చ ల్పామరు ల్మెచ్చఁగాఁ
దా రింతేనియు సిగ్గులేక గణికాతండంబులం బోలె పల్
దారుల్ ద్రొక్కి పదార్థముల్ గొను కవుల్ పాత్రుల్గదా నిందకున్. 3

చ. విలసిత సాహితీవిమలవృక్షముకొమ్మ మయూరనామ సం
కులనరఘాళి శుద్ధపదగుంభ సుమాసవ మేఱ్చు చేర్చినన్
కలయఁగఁ గట్టు సూర్యశతకం బను కండెను దాసు రాముఁడన్
తెలుఁగునఁ గొట్టి కమ్మనగు తేనియఁ దీసితి దీనిఁ గ్రోలుఁడీ ! 4

చ. మును భువి నెంద ఱెందఱు కవుల్ విపులార్థము లెన్ని యెన్ని క
ల్పనములు నాఁట నాఁట నిరపాయమతిన్ రచియించి మించి ర
య్యనుపమ పాండితీచతురులం దొకసాటికిఁ బేటి కంచుఁ గా
కనియెద నే నిహార్థము పరార్థము భాస్వదనుగ్రహార్థమున్. 5

సూర్య శతకము

కిరణ వర్ణనము

శా. జేజేరాయని కుంభికుంభగతమౌ సిందూరముల్ తాల్చియో
యోజం జేగురువాగు లయ్యుదయశైలోపాంతమం దంటియో
రాజీవప్రభ లేకకాలమునఁ బ్రారంభించియో యెఱ్ఱనై
తేజుల్ చిమ్ము నవార్కభాను లిడు నెంతే మీకు నైశ్వర్యముల్.

తా. తూర్పు దిక్కున కధిపతియగు నింద్రుని యైరావత కుంభములకు పూసిన సిందూరము వలెను, ఉదయ పర్వతము నుండి కారుచున్న జేగురు ధారల రీతిని, తామరపూవుల నూతన కాంతిని ఎఱ్ఱనైన సూర్యకిరణములు మీకు సిరులు నొసగు గాత- 1

ఉ. తామరమొగ్గ పెన్గొఱఁదుఁ దప్పని లక్ష్మిని భక్తకోటికిన్
ప్రేమ నొసంగు లాగఁ దలపెట్టియొ తద్వని ముట్టడించుచున్
భీమతమంబునం దగిలి భీతిలు లోకముఁ బ్రోవ జాణలౌ
కోమల పల్లవాభ రవిగోనిచయంబులు మీకు మేలిడున్.

తా. ముకుళించుకొని యున్న తామరమొగ్గలలోని లక్ష్మిని లోకమున కందించు తలంపున కటిక చీకటిని చీల్చుచు, ఆ లక్ష్మిని మానవుల కందించుచు, కోమలములై ఎఱ్ఱనైన చిగురుల బోలిన సూర్యప్రభలు మీకు శోభనము లొసగూర్చు గాత - 2

ఉ. కోమలపద్మగర్భములఁ గొండల శాతశిఖాళి నొక్క మై
మైమును ప్రొద్దుజోల మునుమాపుల ప్రాలి యొకించుకేని వి
శ్రామము లేక ముజ్జగముశాల నటించి సదా పథశ్రమో
ద్దామత నా, మహోష్ణిమము దాల్చు రవిప్రభ లేలు మిమ్ములన్.

తా. ప్రొద్దున, సాయంతనమున–మృదువైన పద్మ గర్భముల యందు కఠినమైన కొండ శిఖరములయందును, సమముగా నిల్చుచు విశ్రాంతి లేక, మూఁడు జగంబులను పర్యటించు, సూర్యకిరణ కాంతులు మిమ్ము కాపాడు గాత. 3

చ. తమ మను పైదుకూలములు తప్పి యనావృతమైన జంతు బృం
దము గని భాస్కరుండు గరతంతుల సాచినఁ దత్క్షణంబ ద
ట్టమయి క్రమక్రమంబున స్ఫుటంబయి దిగ్దళకంబు పేరి మ
గ్గములను నిండు క్రొమ్మడుఁ గకల్మష మీవుత మీకు
భద్రముల్.

తా. చీకటి యనెడి బట్ట తొలగిపోగానే జంతువులను కరుణించి తన కిరణములను తంతువులచే, క్రొత్త బట్టలను కల్పింపజేసి, దశదశలను మగ్గములను, తమకాంతిని నిండించిన బాలభానులు మీకు శుభంబు లిచ్చుగాత– 4

చ. పతిరుచి దూలిన న్వొగిలి వాడిన యోషధి పిండు దెప్పున
ట్లతులిత సూర్యకాంతశిఖి, యాది నెదుర్కొన లేచినట్లు ప్రాక్
క్షితి భృతు ఱెక్క పక్షవినికృంతన నెత్రులుగాఁ జూపు న
ట్లతనుత నెక్కు నర్కునరుణాంశులు మీకును గీడు వాపుతన్.

తా. చంద్రుడస్తంగతుడు కాగా, ఓషధీసతి కళ తగ్గిపోగా సూర్య కాంతములయం దగ్ని స్వాగతమీయగా, మేరుపర్వతము రెక్కలు ఖండించి నపుడు కారునెత్తురు వలె, నెఱ్ఱనైన యర్కుని కిరణములు మీకభ్యుదయము నిచ్చుగాత– 5

ఉ. ముక్కుఁడి గుంటు మొండి వ్రణి మూలుఁగు వానిని దోషకారి నే
యొక్కఁడు సక్క సేయుఁ దెవులోటిచి తక్కక యట్టి సద్దయా
దృక్కలితార్కు సిద్ధగణ దృష్టమహార్ఘ్యములైన యంశువుల్
గ్రక్కున మీ దొసంగులు విఘాతములై చనఁజేయుఁ
గావుతన్.

తా॥ కాళ్ళు, చేతులు, ముక్కు తెగి, మూలుగుచున్న రోగిని తా నొక్కడే తనకిరణములచే చక్క జేయు కరుణాకరుండగు కంజహితుడు మీకు భద్రములు చేకూర్చుగాత-

ఇచ్చట సూర్యకిరణ ప్రసారము వలన కుష్ఠరోగము నిర్మూలమగుట సూచితము. సూర్యశతకకర్త యగు మయూరుడు కుష్ఠవ్యాధి బాధితుడై సూర్యస్తుతి చేసి నిరామయుడయ్యెను. నేడును కుష్ఠరోగములకు, సూర్యకిరణ చికిత్సతప్ప వేఱు చికిత్స లేదు. 6

చ. తొలుతను గుజ్జులై పిదప దొడ్డయి యాదట భూనభోంతరా
కలితములై యనంతరము గ్రక్కున దిగ్గళకంబు ముట్టి య
బ్బలిదనుజేంద్రు నంటి యల ధ్వాంతము విశ్వమునుండి వాపి శ్రీ
చెలువుని దెప్పు నర్యముని చేతులు మీ దొసఁగుల్
హరించుతన్.

తా. మొట్టమొదట పొట్టివియై, క్రమముగా పొడుగై ఆవెనుక నాకాశము నాక్రమించి, దశదిశలు నిండి, ఆనాడు బలిచక్రవర్తిని నడగద్రొక్కిన త్రివిక్రముడగు విష్ణుమూర్తి వలె వ్యాపించిన సూర్యుని కరములు మీ పాపములను బాపుగాత- 7

చ. అరుణుని కెంపుచాయల మహారుణిమన్ బహుళంబు చేసి య
య్యరదపు గుఱ్ఱముల్ మొగము లలన నెత్తిన నోళ్ల గళ్ళెపుం
గఱపుల రక్తరోచులయి గట్లకుఁ గూటము లంటనెక్కి శే
ఖరతను గాంచి రేపు దివిఁ గ్రాలు నినప్రభ మీకు మేలిడున్.

తా. అరుణుని కెంపుచాయలకు నెక్కుడుశోభ గల్పించి, రథమునకు గట్టిన గుఱ్ఱములనోళ్ళ నున్న కళ్లెములవలన దవడల చివరలు తెగి రక్తము వలె, నెఱ్ఱనై ఆకాశ వీధి విహరించు సూర్యాంశువులు మీకు సుఖ మిచ్చుగాత- 8

ఉ. కాలమునం బయస్సులనుఁ గాంచి యొసంగి ప్రజాసుఖంబిడన్
జాలఁ జరించు ప్రొద్దుట నిశ న్విరమించును దీర్ఘదుఃఖ జం
బాల భవాబ్ధి కోడలుసుమా రవి గోవులు భవ్యపావన
త్వాలఘు లవ్వి మీకుఁ బరమాధికతుష్టిని, బుష్టి నిచ్చుతన్.

తా. ప్రొద్దుటనే పాలనిచ్చి,ఆవెనుక దిక్కులకు మేతకై పోయి సాయంకాలము కాగానే, ఇల్లు చేరు గోవుల వలె, తెల్లవారగనే చైతన్యమును కలిగించి, సాయంకాలము వఱకు లోకమునకు శోభకలిగించి, సంసారసముద్రమును దాటుటకు నావలైన సూర్యుని గోవులు (కిరణములు) మీకు భద్ర మిడుగాక.

సంస్కృతమున గోశబ్దమునకు ఆవు అని, కిరణమని రెండర్థములు గలవు. 9

ఉ. చేతులు మోడ్చి యౌదలలఁ జేర్చి త్రిసంధ్యల మ్రొక్కువారి క
త్యాతత బంధమోక్షకరణాధిక బోధము నంబుజాళిఁ బ్ర
ఖ్యాతము సేయు నాఁ బరగు కల్మషభేదులు సూర్య నంశువుల్
ప్రీతిని నిర్వికల్పముగ మీ మది కోరికలిచ్చు గావుతన్.

తా. సంసార బంధములను తొలిగించి మోక్షమునకు మార్గము చూపుచు, పాపములను సంహరించు సూర్యకాంతులు ప్రాతః కాలముననే స్నానము చేసి, సూర్యునికి మ్రొక్కువారికి నెల్లప్పుడు నుల్లాసము గల్పించును. 10

ఉ. లేవడిఁ బైఁడి సోనలు, లలిం బతనంబునఁ జేతికజ్జు లా
త్మావగమంబు దివ్వె సురధామము బోవను బెద్దదార్లు మో
క్షావసనార్థికిం దనువు ద్వారము సొన్పెడి మంచి బెత్తముల్
ప్రోవను ప్రాతరర్కసుఖరోచులు దుర్వ్యధనుండి మిమ్ములన్.

తా. బీదతనముచే కృశించువారికి బంగారము కురియించుటకు హేతువులై, స్వర్గధామము చేరుటకు రహదారులై, కామ క్రోధాదులను జయించి తపస్సు చేయు యోగులకు ముక్తిద్వారమునకు వేత్రహస్తులైన ప్రాతః కాల భానుకాంతులు మీకు భాగ్యదము లగుగాక. 11

చ. మునుమును తూర్పుకొండఁ దుద ముద్దుల కల్కితురాయి మానికం
బనఁగ దిశాసతీమణుల కందపు పూఁతకు రోచనాంబు చ
ర్చన లన నొప్పి మక్కువల జక్కవ లార్చెడి వాఁడిచూపు ట
ర్చనలను గాంచు బాలరవిరశ్ములు మీకిడుఁ జింతితార్థముల్.

తా. తూర్పు కొండకు మాణిక్యమై, ఆకాశగంగలో స్నానమాడు సంగల చూపులకు నాసేచనకములై. సమస్తలోకము నర్చించు సూర్యకరములు మీకు శోభగల్గించుగాత- 12

చ. వెలుఁ గొకడే కనుంగవయి, పేర్చు జగత్త్రయి,నల్వనాల్గుమో
ముల నుతికెక్కి పంచమసుభూతమునాఁ దగి యాఱుకార్ల ని
చ్చలు పలురీతుల న్నెగడి సప్తమునిస్తుతి నష్టదిగ్గతిన్
బొలయు నవార్కదీధితులు నూఱుపదుల్ శుభశోభ
మీ కిడున్.

తా. ఒక్కటే ప్రభయై, రెండు కన్నులకు చూపుల నిచ్చుచు మూడు జగములు నిండి, నాలుగుమోముల నలువ స్తుతికి పాత్రమై, అయిదు భూత ముల వ్యాపించి, ఆఱుఋతువుల గలిగించి ఏడుగురు ఋషులచేతను పొగడ్తల నంది, ఎనిమిది దిక్కుల తొమ్మిది (నవ) కాంతులతో వెలయు పదినూఱుల కిరణములు మీకు సందల నింపు గాక—

ఇందు సంఖ్యాలంకారము కలదు. 18

చ. బడిబడి విశ్వముం దిరుగఁ బల్ శ్రమ దట్టిన యట్లు స్వోష్మచేఁ
బడలిన యట్లు గ్రీష్మదవవహ్నిని వేగిన యట్లు మాటికిన్
బుడమి జలంబు ద్రావి జడి పూటలు జల్లులుగొట్టి తోయముల్
వెడలి హిమార్తమౌ రవి యభీశుచయం బిడు మీకు
భద్రముల్.

తా. వేసవిలో బాటసారివలె, దాహముచే సముద్రోదకములన్నియు త్రావి, ఆ నీటిని తిరిగి, వర్షరూపమున భూమిపై ప్రవహింపజేసి, ఆ నీటి శైత్యముచేత, హేమంతఋతువును గల్పించు, సూర్యాంశువులు మీకు శోభాయమానము లగుగాక- 14

చ. కలయ దిశావధూటులకుఁ గన్నులపండువుగాఁగ నస్ఫుటో
త్కలనను నూగునూగు తెలి దాశువు సొంపుల నింప నుల్లస
న్నళినవిలోచనం బగు దినంబు మొగంబున మొల్చినట్టి మీ
సల నునురేకఁ బోలు దివసప్రభునంశులు మీకు మేలిడున్.

తా. దిక్కులనెడి స్త్రీలకు కన్నుల పండుగగా, దినము మొదల నూనూగుకాంతులతో మొల్చు కిరణములను నూనూగు మీసాలవలె నలరింపజేయు నర్కుని బాలభానులు మీకు ప్రతిపత్తి కలిగించుగాక- 15

చ. తల నెలబాలుఁ డాలుగొనఁ దక్కు నితం డని శూలి నూతనా
కలిత సరోజగహ్వరసుఖస్థితికిన్ విధి చిమ్మచీఁకటుల్
వలె నలుపైన మేనికగు బాధకు భీతిలి కృష్ణదేవుఁడున్
గొలుచు దినేశ సద్రుచుల క్రొమ్మెఱుఁకల్ మిముఁ బ్రోచు
గావుతన్.

తా. ఏ సూర్యు డుదయించిన, తనతలపై నున్న చంద్రుడు కాంతి తఱిగి పోవునని శివుడు భావించుచున్నాడో. ఎవని కిరణములచేత తానున్న తామర పూవు గద్దె కదలిపోవునని, బ్రహ్మ భయపడుచున్నాడో, నల్లనిచీకటి అంతయు పోయినందున, నల్లని తనశరీర మేమగునో యని, కృష్ణుడు భ్రాంతిజెందుచున్నాడో, అట్టిసూర్యుని నూతన కరములు సంతసము కలిగించును గాక- 16

ఉ. కొండకు విర్వియున్ దెసలకు న్నిడివంబులు వేలవేఱుగా
నుండుట వార్ధికిం గలుగ నుర్వినిఁ జెట్టులు పీండ్లు గట్టులున్
మెండుగఁ దోపఁ జీఁకటిని నెట్టి జగన్నిశిసీప్రబోధమున్
నిండుగ సల్పు బాలతరణిప్రభ మీకును గీడు వాపుతన్.

తా. సమస్త భూప్రపంచమున గల, కొండలు, నదులు, నగరములు, ఏఱులు, సరస్సులు, వృక్షములు, గుట్టలు, పుట్టలు, ప్రకాశమానమైనట్లుగా చేసి, జగమనెడు పద్మమునకు నవ్యవికాసము గలిగించు, తరణిప్రభ మిమ్ము ధన్యులుగా చేయు గాక— 17

శా. అస్తవ్యస్తుఁడు గాక నైజరుచియై యానంత్యముం గల్గి సం
గ్రస్త ధ్వాంతత విశ్వధామమున నేకత్రస్థ దీపంబు నా
నస్తోకంబుగ ముజ్జగాన దిగ నేహాపేక్ష నిత్య క్రియా
శస్తిం గ్రుమ్మఱు ప్రాజ్ఞవాక్కిరణోచ్చైః కాంతి మే
ల్మికగున్.

తా. అస్తవ్యస్తముగాక, ఏకాకారముగా, నిజకాంతులచే, అనంతమై చీకటి నెల్ల పోగొట్టి బ్రహ్మాండగేహమునకు నేకైకదీప మైన సూర్యకిరణాళి మీ కుచ్చైఃస్థితి గల్గించుగాక- 18

ఉ. వాడును డూఁడువంటి యహివర్గ మయో యని నాగలోకమున్
గూడక చక్రవాళమునకుం గల యాఖ్యకు నంచుఁ బ్రక్కలన్
వేఁడిమి యీకజాండమునఁ బెంకులు ప్రేలు నటంచు మింటిపై
నాడక స్వేచ్ఛఁ బోవ బయలైన యినప్రభ లేలు మిమ్ములన్.

తా. నాగలోకము వాడిపోవు నని పాతాళము చొరక చక్రములకు వేడిమి చూపక, బ్రహ్మాండకర్పరము పగులునో యని, మఱీ ఊర్ధ్వముఖముగా వ్యాపించక, స్వేచ్ఛగా సంచరించు, సహస్రాంశుని అంశువులు మీ కానంద మిచ్చుగాక- 19

ఉ. కాలమొకండె కాదట జగంబును నీలిమఁబాయఁ జీకటుల్
ప్రేలఁగ మంచుకొండవలె రేవెలుఁగు న్విలయంబు నొంద సి
ద్ధాళికిఁ గేలు మోడ్పులటు లక్కముదప్రకరంబు బద్ధతన్
గ్రాల నొనర్చు ప్రాతరరుణప్రభ మీకునుఁ గోర్కెలిచ్చుతన్.

తా. ప్రతిదినము జగంబున గల చీకటుల మాయజేసి మంచుకొండ వలె చంద్రుని నిలువజేసి, తన్నుగూర్చి చేతులుమోడ్చి స్తుతించు సిద్ధాళికి ముద మును గూర్చు పగటివెలుగఁజేని కాంతి - మీ కోర్కెలీడేర్చుగాక. 20

ఉ. తామరపూలడాల్గొనక తద్దయుఁ బెంచును తారకాళి నెం
తేమటుమాయఁ గప్పు వెస నెప్డు దినంబు నిమేషమాత్రఁగా
నేమియుఁ జాల దట్టి విపరీత జగత్త్రితయైకచక్షువౌ
గాములతేనితేజ ఘనఘత్వము మీకు ఘటించుఁగావుతన్.

తా. తెల్లనైన తామరపూవులకాంతి హరింపకయే చుక్కలకు మిక్కిలి శోభ కల్గించును. నిమేషములో చీకటినంతయు మాయజేయును. లోకత్రయ చక్షువైన ఆ సూర్యుని మహాతేజము మీ కుద్దీపనము గల్గించుగాక. 21

చ. ఇగమున చల్లనౌస్థలుల కెక్కెడు వేఁడుకనో వసుంధరన్
దిగిభకరాగ్రపుష్కరతతిన్ విరియింపనో దిక్కదంబమున్
మొగి హరిపాదముం గడచి ప్రొద్దుట సత్కృపనో
సుదూరమున్
దగఁ ద్రుటిలో నలర్చు రవిధామము వాపును మీకు దుర్దశల్.

తా. చల్లదనముకొఱకు, శీతలస్థలుల చేరు వేడుకతోనో దిక్కుం జరముల తొండముల బిల్చు సీటిని నాసించియో యా పాతాళలోకమువఱకు గల దిక్కుల నన్నింటిని త్రుటికాలములో గమించు తోయజబంధుడు, మీ బంధము లను సడలించుగాక. 22

చ. ప్రళయమునన్ మలల్ విఱచు ఊడతిగాలికి నాఱిపోవ దు
జ్జ్వల మహనీయ కాంతిమయి పట్టపగల్ వెలుఁగొందు వీత క
జ్జలము పతంగసంభవ మజస్ర మఖండము వర్తియేదు దీ
వుల వెలిఁగించు దీపము మిమున్ రవిదీప్తి సుగింపఁ
జేయుతన్. ౨౩

తా. ప్రళయకాలమున కొండలను పిండిచేయు గాలికి నారిపోవదు. ఉజ్జ్వలమైన కాంతిచే పగలంతయు వెలుగును. పతంగ సంభవమై, అఖండమై, వ్యతిరేకయే సమస్త దీపులను వెలిగించు దీపమగు రవిదీప్తి మిమ్ము విరాజిల్ల జేయుగాక. 23

చ. మొనయుచు నాళలెల్లఁ దుదముట్టెడి శ్లాఘ్యగుణాళి గౌరవం
బును నుదయాద్యహోగమ సమున్నతిఁ బర్యవసాన వర్జితం
బును గలదై క్షణంబునుఁ దమో నిచయంబునుఁ జేరఁ బోక మే
ల్గనురుచివంటి భానురుచి జ్ఞాన దయాదులు మీకు నిచ్చుతన్.

తా. ప్రొద్దుటనుండి బయలుదేరి ఒకేరీతిగా దిక్కులన్నింటిని వెలిగించుచు, ముగింపు అనునది లేకుండ అందరు పొగడదగినటువంటి గుణ గౌరవముచే నొప్పుచు, క్షణమాత్రమున చీకటినెల్ల హరించు సూర్యకాంతి మీకు జ్ఞాన దయాదుల నిచ్చుగాక. 24

చ. ప్రశమితతారకోర్జితబలం బగు శక్తినిఁ దాల్చి చంద్రకాం
త శిఖి నడంచి యయ్యతనుదర్పత మోహరవిస్ఫుర న్మహో
తిళయిని యైన వీక్షణరతిం దగి రెండవ క్రౌంచభేది నాఁ
గుళలతఁ గాంచు భాసురుచికుట్టి యొసంగుత మీకు లక్ష్మలన్.

తా. ఇందు సూర్యతేజము కుమారస్వామితో పోల్పబడినది. కుమారస్వామి తారకాసురుని నణచినట్లు సూర్యకాంతి తారకల (చుక్కల) నణచును. చంద్రకాంతముల కాంతిని కుమారస్వామి ధిక్కరించును. సూర్యుడు చంద్రకాంతముల కాంతి తగ్గించును. ఈ రీతిగా సూర్యతేజస్సు కుమారస్వామిని పోలి యున్నది. 25

చ. తెలతెలఁ బాఱు వెన్నెలద్యుతిన్ రవచీఁకటి నల్లనల్లఁగాఁ
బలుచని తమ్మిపుప్పొడినిఁ బచ్చదనంబుల ప్రొద్దుపొద్పునం
గలననుఁ గెంపుచాయల జగం బను జిత్తరు వ్రాసినట్టి మే
ల్కల మగు భానుదీప్తి యతులప్రమదం బిడు మీదు
చూడ్కికిన్.

తా. తెలతెలవారగా జారిపోవుచున్న వెన్నెలల తెలుపు రంగును, అప్పుడే పీడుచున్న చీకటి నలుపు రంగును, పద్మముల పుప్పొడి యందలి పసుపు రంగును, ప్రాతఃకాలమున గనుపట్టు, సూర్యకిరణముల ఎఱుపు రంగును, కలిపి జగమనెడు చిత్రరువును చిత్రించెడితూలికవలె నొప్పు బాల సూర్యకాంతి మీకు మేలొనగూర్చుత. 26

ఉ. మేరునగంబుమార్గమున మించిన కెంపులధూళి లేచెనో
తేరునఁ దీర్చు పొంకముగ దిద్దిన యెఱ్ఱని వైజయంతియో
స్వారిగుఱాలు మేల్త్రొగరుచాయల జూల్కదలించునో యటం
చారయ నొప్పు బాలతపనాంశులు దోలుత మీకుఁ బాపముల్.

తా. మేరునగమునందలి కెంపులధూళిచేతనో రథమునకు గల ఎఱ్ఱని పతాకముననో, స్వారి గుఱ్ఱముల నెఱ్ఱని కాంతుల వలననో ఎఱ్ఱనైన ప్రొద్దుటి సూర్యకాంతులు మీకు శోభకలిగించుత. 27

ఉ. చీఁకటిఁ బుచ్చు వేడిమినిఁ జేయదు వెల్తురు నిచ్చు బెద్ద రూ
పై కనరాదు రే నడచునంతఁ బగ ల్వెలిగింపఁబోదు ప్రా
భాకర మైన బాలరుచిపాళియ పూర్ణము దిజ్ఞభోవకా
శాకలితంబె మీకు సకలార్థములన్ ఘటియించుఁ గావుతన్.

తా. చీకటిని ప్రోదోలును- అయినను, వేడిచేయదు, కావలసిన వెలుగును నిచ్చును. అట్లని పెద్ద ఆకారముతో నుండదు. రాత్రి నడచియు, పగలు వెలిగింపదు. ఆకాశము భూమియు, సమస్తమును వ్యాపించు, బాలసూర్యకాంతులు మీకు శ్రేయస్సు ఘటించు గాక. 28

చ. చుఱుకయి కాంతిదంబు నలుసు న్విపులంబయి కానరాక యొ
క్కరికిని కానవచ్చియు జగంబున సిందున నుండి యందునున్
వఱలును నశ్వరం బయి యనశ్వరమౌ మునివేద్య మెల్లవా
రెఱిఁగియు నట్టి లోవెలుఁగు రెంటి యినప్రభ మిమ్ము
నేలుతన్.

తా. సూర్యుని వేడిమి తీవ్రముగ నుండియు, శాంతి నిచ్చును. అణువు వలె చిన్నదిగ నుండియు, మహావిపులమైనది. అది-అందటికి-కనబడును గాని, ఆయనదరికి, మనము పోలేము. ఇక్కడ, అక్కడ-అనుమాట లేక, సర్వమును ప్రకాశింప జేయునదియై, మునీశ్వరులకు మాత్రమే గమ్యమైన, బాలసూర్య కాంతి మీకు మేలుచేయుగాక. 29

ఉ. సొమ్ములు గాగ రత్నములు జొప్పడు గూర్చును గాఱుచిచ్చర
ణ్యమ్ములు గాల్పుఁ జందురుఁడు "హా యిని" దేల్పఁగ జేసి మూఁడు లో
కమ్ముల భూష యై వెస నఘమ్ములు దోలుచు వాన నిచ్చి సౌ
ఖ్య మ్మిడి పెక్కు కర్జముల కర్త్రి యినప్రభ మిమ్ముఁ బ్రోవుతన్.

తా. సూర్యు డొక్కడే యయ్యు ననేకకార్యములు సాధించును-రత్నములు నగలకు కూర్చునపుడు వానిని వెలిగించును. కారుచిచ్చును కల్పించి యరణ్యములు కాల్పించును-చంద్రునకు హాయిగల్పించును. లోకమునకంతకు నేకైకమైన యలంకారముగా భాసిల్లును-సరియైన కాలమున వానలు కురియించును. అట్టి సూర్యకాంతి మీకు భద్రము నిచ్చును. 30

మ. కనువ్రాలన్ శ్రుతిమ్రాన్పడన్ రసన నాకంటోక ముక్కొద్దియు
గ్గన కాత్వక్కు స్పృశింప కుల్లము నడంగన్ శ్వాసమొక్కండు ద
క్కను వేఱొక్కటి లేక తూలిపడు నక్కాలాహి సందష్టమౌ
జనమున్ లేపెడి వెజ్జు బాలరవితేజం బార్చు మీ యాపదల్.

తా. కనులు కనబడక, చెవులు వినబడక, నాలుక మెద్దుపోవ, ముక్కు చదియగా శరీరము స్పర్శలక్కయుండి, ఊపిరి యొక్కటే నిలిచి, కాలసర్పముచే కఱువబడిన ప్రాణిలోకమునకు ఆ రోగము పోగొట్టి, చైతన్యమిచ్చు సూర్యదీప్తి మీకు తేజస్సు గలిగించు గాక. 31

శా. కన్నీర్వంటి హిమంబునెల్ల వెసఁ దగ్గంజేసి యింతింతగాఁ
గన్నిండౌ నెఱుపున్ హరించి బలు జోకం బేర్చు నిర్దోషతన్

విన్నాణంబుగఁ జూడఁజేసి భువనప్రేక్షం ద్వదాపత్తి వి
చ్ఛిన్నంబు న్నలుపు న్నవార్కరుచుల న్సిద్ధాంజనప్రక్రియన్.

తా. కన్నీటివంటి మంచును తగ్గజేసి కన్నులలో గలుగు నెఱుపును హరింపజేసి, ఏ దోషములు లేకుండ భువనములను చక్కగా జూచుచు, సవిచ్ఛిన్నముగా సంచరించు సూర్యకాంతులు మీకు శోభను గూర్చుగాత. 32

ఉ. ప్రొద్దుదయించు దిక్కుననుఁ బుట్టి నెలం గడుఁ దూల్చి యెఱ్ఱఁగా
దిద్దినయట్లు తోఁచి గడిదేఱు నవాబ్జము నట్టె లేపుచున్
దద్దయు ముజ్జగంబులకు దా రొక సొమ్ములుగాఁ దలిర్చుచున్
ముద్దులుగుల్కు భానుకరముల్ విభవంబులు మీకుఁ జేయుతన్.

తా. ప్రొద్దుదిక్కున నుదయించి, చంద్రకాంతిని తగ్గించి, ఎఱ్ఱ యెఱ్ఱగా నొప్పుచున్న క్రొత్తతామరకు కమనీయత గల్పించి, మూడులోకములకు నెవడు భూషాయమాణు డగుచున్నాడో, అట్టి సూర్యుని కిరణములు మీపాపములు బాపుగాత. 33

చ. పొలుపుగ ముజ్జగంబు లను పూవులతోఁటను బెంచు రాత్రి యన్
గులుకుమిటారి చంద్రుఁ డను కుండను బ్రాఙ్నగచక్రవాళ మన్
చెలువపుబోదె యన్ బగటిచెట్లకుఁ దా నమృతంబు వోయ ని
మ్మల మొలకెత్తు లేఁజిగురు ప్రొద్దుటియెండ ముదంబు మీ కిడున్.

తా. రాత్రియను కన్య మూడులోకము లను పూవుతోటను పెంచుటకై చంద్రుడను కుండను, తూర్పుకొండపై నిలిచి పగటిచెట్లకు అమృతము పోయుచున్నదో యనునట్లున్న లేతయెండ మీకు శుభము నిచ్చుత. 34

చ. అరుణుని యెఱ్ఱచాయ లెనయ న్నగడంబుల డంబు లొక్కటన్
మెరమెరఁ దారకాచ్ఛవి భ్రమింపఁగ ముత్యపుఁజాయ లొక్కట
న్సిరి గన నల్లనల్ల నగు చీఁకటిసంద్రము ద్రావునట్టి పూ
ర్వరవి విభాత్యపూర్వబడబాజ్వలనం బిడు మీకుఁ బుణ్యముల్.

తా. ఇందు బాలసూర్యకాంతి బడబాగ్నితో నుపమింపబడినది. అరుణుని వలె, పగడములభాతి ఎఱ్ఱనై, అచ్చటచ్చట నున్న చుక్కలవలె తెల్లనై, అల్ల నల్లన-నల్లనైన చీకటియను సముద్రమును త్రావు బాడబాగ్నివలె నొప్పు ప్రాతః కాల సూర్యతేజము, మీకు శోభాయమాన మగు గాక. 85

ఉ. మద్దెల దిద్దిమల్ సరిగమా యను గీతులు గద్దెపద్దెముల్
గ్రద్దన దిద్దు వేలుపుల గాణలు తొల్లిటి సుద్దు లొద్దికన్
విద్దెలమారి వేల్పురుసి పెద్దలు సద్దిడ ముజ్జగానకుం
దద్దయు జవ్వనం బొసగు నవ్యరవిప్రభ మీకు మేలిడున్.

తా. గంధర్వులు మనోహరమగునైన గద్యపద్యములతోడను, వేల్పు గాయకులు, మద్దెల ధ్వనులతోడను, ఇతరదేవతలు స్తుతులచేతను, నలరించు బాలసూర్యుడు జగంబులకు యౌవనం బొసగు గాత- 86

ఉ. రిక్కలు పల్చనై తమము ప్రీలఁగ నిందు శిలాళి పాఱుటల్
తక్కఁగఁ జంద్రుఁడు న్మెఱుఁగు దప్పుట నోషధు లుక్కువీడ నా
చక్కని ప్రొద్దు ప్రాఙ్నగము చక్కని కొంచెము నిల్చియుండ ద
వ్వెక్కియు నెక్కకున్న దివసేశునితేజము మిమ్ము బ్రోచుతన్.

తా. చుక్కలు పల్చనకాగా, చీకటి మాసిపోవగా, చంద్రకాంత శిలలు తప్ప చంద్రుడు కాంతిహీనుడు కాగా, ఓషధీలతలు, తమ జిగి వీడగా తూర్పు కొండ నెక్కియు, నింకను దీర్ఘముకాని బాలసూర్యకాంతులు మీకు సిరుల నొసగు గాత. 87

చ. నవనవ యౌవనంబుల వనంబుల రక్తదళంబు దంబులన్
గవకవఁ జూపి చెంతలను గ్రంతలఁ గుంతల దాఁటి సాటి నా
కెవ రెవ రంచు దోడుపడు నీడకు చేడియతమ్మి దుమ్మురా
రవరవ నిక్క నెక్కు దినరాట్ఛవి మీ కగుఁ బాపశాంతికిన్.

తా. వనములకు యౌవనము నొసంగి, ఎఱ్ఱనైన దళములకు నెఱ్ఱనికాంతి నిచ్చి, దగ్గఱగను, దూరముగను, మాటుచోటను నదిలేక, సమస్తజగంబును వెలిగించు సూర్యకాంతి మీకు పాపశాంతి చేయునుగాక. 88

చ. మురిసిన తమ్మిపూవు జలముం గులికించునె కాని యావిరిన్
నెరపవు చూడ్కులన్ వెలుగు నింపునె కాని యొకింతయేనియున్
చుఱచుఱ సేవు ప్రాఙ్నగము చోటను మున్నటుపై దివంబునన్
వరుపదికల్ నటించు శుభ భాను నవాంశులు మీ కొలార్చుతన్.

తా. తమ్మిపూవందలి జలమును కులికించును గాని-ఆవిరిగా మార్చదు. చూపునకు వెలుగునింపును గాని ఒకింతయేని, చుఱచుఱ మనదు- తూర్పు కొండనే గాక, దినంబంతయు నిట్లే ఏకాకారముగా నుండు బాలసూర్య కిరణములు-మీ దోషములు పోకార్చు గాత. 39

చ. అమరవిభుండు గొల్చెడి బృహస్పతి కే పెదవాడ దిందు కే
మమరుల జ్యేష్ఠుఁ డయ్యుఁ జతురాననుఁ డైన విరించికేని నో
రు మెదల దర్చవేళ బెదరుం దడబా టగునట్టి సచ్చరి
త్రము గల సూర్యదేవుని స్ఫురన్నవరోచి సుశాంతి మీ కిడున్.

తా. అర్చనావేళయం దెవని యుదయము లేక, ఇంద్రగురువగు బృహస్పతికి మాటలు వెలువడవో, బ్రహ్మదేవునికైనను వాక్కు విజృంభింపదో అట్టి సూర్యోదయకాంతి, మీకు శాంతి నిడుగాత. 40

చ. మలలకు మీఁద జేగురులు, భ్రాకులయందుఁ జివుళ్లు వార్ధిచా
యలఁ బగడంబులున్ దెసల హత్తుల నెత్తులఁ జెందిరంపుఁ బూఁ
తలు దివి మేరుశైల భువిఁ దప్త సువర్ణములైన సూర్యర
శ్ము లుదయకాల శోణములు సొంపుల నింపుల మీకు నింపుతన్.

తా. కొండలమీద జేగురుధారలై, చెట్లయందు చిగుళ్లై, సముద్రతీరమున దిగ్గజ కుంభస్థలముల సిందూరములై, మేరుపర్వత శిఖరములు తప్త కాంచన సన్నిభములైన నెఱ్ఱని సూర్యకాంతులు మీకు సొంపు నింపుత. 41

చ. నెల తమిమీఱ నస్త శిఖనెత్తిన యుండ వెసం దమోహాలా
హలము నిపీతమైన నరుణాఖ్య కిసాలయ మొప్పు ప్రత్యుష

స్సలలిత కల్పకం బొదవఁ జక్కని కెం బసపంచు కోకతో
వెలలు సరోజలక్ష్మి యనఁ బేర్చు రవిప్రభ మీకు మేలిడున్.

తా. అస్త్రాదీశుడైన శివుని జడలయందున్న శశి కాలకూటమను విషము త్రాగగా, అరుణ కిసలయములవలె ఎఱ్ఱనైన కల్పకమువెనుక చక్కని పసుపు చీర ధరించిన లక్ష్మి యట్లు ప్రకాశించు సూర్యకాంతలక్ష్మి మీకు సంపద లొసంగు గాక. 42

ఉ. పుట్టదు సంద్రమం దచటఁ బుట్టిన కౌస్తుభ ముఖ్యవస్తువుల్
చుట్టలు గావు పద్మమును జూడము చేతను, విష్ణువక్షమున్
ముట్టదు లాఁతి లేవెలుఁగు ముజ్జగమందు వ్యవస్థ లేర్పడన్
బుట్టెడు మండలాగ్రమునఁ బూషున కా సిరి మీకు మేళ్ళిడున్.

తా. సముద్రములో పుట్టలేదు. అందు పుట్టిన కౌస్తుభము మొదలగు నవి చుట్టములు కావు ; చేతిలో పద్మము లేదు. విష్ణు వక్షఃస్థలము ముట్టదు. అయినను లక్ష్మివలె సమస్తము నిచ్చి, సూర్యకాంతలక్ష్మి మీకు సిరుల నొసగు గాత. 43

అశ్వ వర్ణనము

ఉ. మేరువుమీఁద నున్ననగు మేల్మిశిలల్ నలఁగంగనీక సా
మీరజవంబునం దుముకఁబెట్టిన గుర్తులు వేఱె లేమిచే
చారుతరార్క కాంతమణిజం బగు వహ్నియ దారి తెల్పఁగా
మీరిన సూర్యగుఱ్ఱములు మేలుగ ముజ్జగ మేలు గావుతన్.

తా. మేరుపర్వతముపైనున్న శిలలు నలగకుండ, మహావాయు వేగముతో దుముకుటచే గుర్తులు వేఱే లేకపోగా, సూర్యకాంత శిలలు కరిగి, అందలి అగ్నిచే దారి స్పష్టమగుచుండగా పర్యటించు సూర్యాశ్వములు మీకు శోభన మిడుగాక. 44

ఉ. దగ్గఱ బగ్గునం గిరణతాపము వీపులవేఁప దప్పిమైఁ
దగ్గక యొక్కనాఁట దివిదారి వడారము దాఁటి వేసటన్

నగ్గుచు గంగ నీర్మొకలు సాచి శిరంబులు వాంచి త్రావుచో
జగ్గెడు సప్తసప్తి ఘనసప్తులు మీకు హితంబు సేయుతన్.

తా. ఒక్కొక్కప్పుడు దగ్గఱగా సూర్యకిరణముల వేడిమిచేత పీపులు చుఱుక్కుమనుచుండగా. దప్పిచే- నాకాశమార్గము నధిగమించుచు ఆకాశ గంగ కనఁబడగానే మెడలువంచి గంగనీరు త్రాగెడి రవి గుఱ్ఱములు మీకు మేలు చేయుగాక. 45

చ. పటికపు మానికాల చలపం దమనీడలు వేఱె వాజులం
చటు నిటు బోవఁ ద్రొద్దుతిరుఁ గాఱినఁ గెంపులఁ జూచి సంజ యం
చటమట మెల్లనం జను నొయారపు పచ్చలపట్ల గానరా
కిటుల ననూరు మేరుశిఖ నేఁచు నినాశ్వము లేలు మిమ్ములన్.

తా. స్ఫటిక భూములయందు తమ ప్రతిబింబములు చూచుచు నిల్చి అచ్చటచ్చట ప్రొద్దు తిరిగిన దెల్లని సంజకాంతులను చూచి మెల్లగా నడుచుచు, పచ్చగా నన్న మరకత శిలలమధ్య లీనమగుచు, సూర్య రథసారథియైన యనూరునికి పరిశ్రమ కలిగించు నశ్వములు మీకు శ్రేయస్సుల నొసగుత. 46

చ. అహిరిపు నన్న లాగిన నొయారముగం జలియించి పాఱుచున్
గుహజననీ సమీపమున గొప్పరథంబు గతిం జవంబుతో
వ హరితకాంతితో మఱుఁగు దబ్బలతో నపరార్క నందినీ
మహిమ వహించు నర్యముని వాహపుబంతి శుభంబు మీకిడున్.

తా. సూర్యసారథి కళ్లెములను లాగుచుండగా. ఆకాశగంగ సమీపమున కొంచెము వేగముగా బోవుచు, ముఖములనుండి వెలువడు నురువులు పచ్చని కాంతితో నిండగా, యమునానదివలె నొప్పు సూర్యాశ్వపంక్తి మీకు శుభముల నొసగుగాత. 47

ఉ. దారికి నావ లీవల సుధాంధులు స్వర్గిరి వంగుచు న్నమ
స్కారము సేయఁ గిన్నరుల కన్యలు సిగ్గున మోము లగ్గుహా
ద్వారములం దిడంగ నరుణాఖ్యుఁ డదల్చినఁ గాని యించుకం
తోర మెడం దినేద్ధయము లూఁడెడి హేషలు దోలు మీ కొలల్.

మేరుపర్వతోపాంతముల దేవతలు గిరియందు వంగి నమస్కారములు చేయగా, కిన్నరీకన్యలు సిగ్గుతో గుహాద్వారములనిల్చి చూచుచుండగా, సారథి కళ్లెములు లాగుచుండినను, మెల్లమెల్లగా నడచు రవి హయములు మీకొలల నడంచుత. 48

ఉ. తమ రుచిచేతఁ బచ్చనగు తట్లమొగుళ్లను తెక్కలొప్పఁ గ
కళ్ళెములను లాగ నెత్తురులులేచిన నోళ్ళను ముక్కలొప్ప వో
మమునను దుఱ్ఱుమంచు వడిఁ బాఱు సుమేరుశిఖాగచారికీ
రము లన నొప్పు సూర్యునిగుఱాలు వరాల సరాలు మీకిడున్.

ఆకుపచ్చనైన తమ శరీరకాంతిచే తెల్లనగు మేరుపర్వతపు చరియలను పచ్చదనము కలిగినట్లు చేసి, మేఘములను రెక్కలతో కళ్లెములు లాగుటవలన నోటినుండి వచ్చు రక్తము నెఱ్ఱదనముతో మేరు శిఖరాగ్రమున చిలుకలవలె తుఱ్ఱుమని పాఱు సూర్యాశ్వములు మీకు శ్రేయము లొసగుత. 49

అనూరు వర్ణనము

చ. పొడుపుగొండ రంగమునఁ బొంకపు రేతెఱచొత్త లక్ష్మి క
న్పడ నుడుపంక్తి పేరిటి నవం బగు పూవుల దోయిలింత జొ
ప్పడ నిడి సూత్రధారత దివంబున నాలుగు జాలయంకముల్
నడపెడి లోకనాటిక ననం జను నయ్యరుణుండు మీ కగున్.

తా. తూర్పుకొండ అను రంగస్థలమున రాత్రి యనెడి తెర తొలగగా, నచ్చటచ్చట నున్న నక్షత్రములు పుష్పాంజలిగా, నాలుగు జాములనెడి నాలు గంకముల జగన్నాటకము ప్రారంభించు సూత్రధారుడైన అరుణుడు మీకు శుభంబు లిడుగాత. 50

చ. హరులకు నగ్రగ్యుఁ డన్, హరిన యాతఁడు మోచుఁ బళు
క్రియం జరా
చర సమభావకర్మతతి సాక్షిని యాతఁడు పక్షపాత సం
చరణుఁ డటంచు నీడునను సామ్యము నొందియు దృక్ప్రవృత్తి
ద్వీపమున్
దరిమెడి స్థేమ ధామములధామ మనూరుఁడు వాపు మీ కొలల్.

తా. తాను సూరుని వాహనములగు గుఱ్ఱముల కగ్రేసరుడు. అతడు పశువువలె హరిని మోయుచుండును. తాను సర్వకర్మములకు సాక్షి. అతడు పక్షపాతము (ఱెక్కలతో ఎగురుట) కలవాడు. తాను జగమునంతను దీపింపజేయు సమరుచికల సర్వకర్మ సాక్షి. అతనికి బలమున్నను తాను వయస్సులో పెద్ద. ఈ విధముగా సోదరుడైన గరుత్మంతుని మించు స్థిరత్వము, ప్రకాశము గల అనూరుడు మీ కానంద మిచ్చుగాత. 5

మ. వఱువాతన్ హిమముల్ స్రవించు శశిశోభల్ ద్రావ జబ్బెక్క్రముం
దఱిఁ గాస్తోజ్జ్వలదీపనంబు వెనుకన్ భానుం డటంచు న్నుతా
దరత న్సిద్ధులు సాధ్యు లంబరమునన్ దత్తార్ఘ్యులై చూడ భా
స్కరసారథ్యము సేయు వేల్పు మిము రక్షాదక్షుఁడై యేలుతన్.

తా. ప్రాతఃకాలమున దూరమునుండి సూర్యుని స్తోత్రము చేయువారును, అర్ఘ్యముల నిచ్చువారును వీక్షించుచుండగా, సిద్ధులు మొదలైనవారు ఆకాశమున చూచుచుండగా, చంద్రకిరణములయందు మంచుకణములనాని తూర్పు దిక్కున సూర్యునిగొల్చుచు నొప్పు సూర్యసారథి మీకు శోభ కలిగించుగాక. 52

మ. వఱువాత న్విధ రశ్ములం దుదిపగల్ మానన్ స్వతంత్రుండుగాఁ
బరిషత్స్తోత్రవిలాసుఁగా హరిపదవ్యాపారుఁగా నా ద్విజే
శ్వరునందున్ సమయప్రకర్ష లఘుతం జాటంగ నేవేచ్ఛమై
నరుణుండుం దనపాటి సేయు నరుణుం డక్రాంత మేలు
న్మిమున్.

తా. ప్రొద్దుటనే సూర్యునివలె కిరణములను వ్యాపింపజేసి, స్వతంత్రుడై లాఘవముతో వానిని వ్యాపింపజేసి బుధులు ప్రశంసించుచుండగా బ్రాహ్మణులకు విలాసము గల్పించి, రెండవ సూర్యునివలె నొప్పు ననూరుడు మీ కనూన సుఖముల నిచ్చుగాక. 53

ఉ. రే యను తీగకుం బరశురీతిఁ దమోఽటవి కర్చిభాతిఁ బ్రా
క్తోయజనేత్ర కల్వలనుఁ గోయు కరాగ్రగతిం జగత్తునం బో

ధాయతి ధాతపద్ధతి వియద్భువు లేర్పడఁ దొల్చునట్టి మేల్
ఖాయిస్థితిన్ దలిర్చెడు ద్యురత్నముసారథి మీ కొలార్చుతన్.

తా. చీకటి యను లతను ద్రెంచు గండ్రగొడ్డలియై, చీకటి యను నరణ్యమును దహించు గార్చిచ్చై, తూర్పు దిక్కనెడు వనిత కష్టములను తొలగించు హస్తమై, ఆకాశమును భూమిని నైక్యముసేయు బ్రహ్మవలె నొప్పి. దివి భువి వేఱుచేయు దివ్యరత్నమౌ సూర్యసారథి మీకు మేలుచేయుగావుత. 54

ఉ. వానకుఁ దూర్పుగాలివలెఁ బావకకీలకు ధూమమట్లు లో
కానకు నాదిసృష్టిగతిగా శ్రుతిరాశికి నోంకృతి స్థితిన్
భానుని గ్రుంకునందు నటనం బిడు శూలికి నంది నాందిలా
గై నవి నాప్తుతే ర్నడపు న వ్వినతాత్మజుఁ డేలు మిమ్ములన్.

తా. వానకు తూర్పుగాలి రీతి, అగ్నికి పొగ యట్లు, లోకమునకు మొదటి సృష్టివలె వేదమునకు నోంకారమైన కరణి సంధ్యాకాలమున, శివుని నాట్యారంభమున నాందిభాతి సూర్యునితేరు నడపు ననూరుడు మిమ్మేలును గాక. 55

ఉ. మేలిమిబండలం గలసి మించిన సూర్యగుఱాల చాలునుం
బోలెడు పచ్చలం గొలికిపూసకు మేల్కురువిందమై స్వకీ
యాలఘుదీప్తి మేరుకుభృదాభరణం బొనరించు నమ్మహా
వ్యాళ విరోధి యన్న దవులం బిడి మీ యఘపంక్తి నెట్టుతన్.

తా. మేరువుపై రథము నడపునపుడు బంగరువన్నె గాంచి, ఆ వెనుక గుఱ్ఱములు ఆకుపచ్చని కాంతిచే నచటి బండలు ఆకుపచ్చరంగుతో నొప్పగా, తనయొక్క స్వకీయమగు కాంతిచేత మేరుపర్వతమునకు నాభరణాయమానమైన అనూరుడు మీ పాపములను బాపుగాత. 56

చ. చిఱుతెనఁగోల బెత్తమును చేతను బట్టి గుఱాలపేరి స
ప్త రుచిర కక్ష్యలం గదపి ధ్వాంతపదావళి బొప్పి తేర్తి ఘుం
దిఱవుగ నుండి నేర్పున ధరేశులఁ జూపు జగత్ప్రభా మనో
హర దినరాజు పెద్దప్రతిహారి సదా మిముఁ బ్రోచుఁగావుతన్.

తా. జగమనెడు మహాసభకుగల ఏడు కక్ష్యలను ఏడు గుఱ్ఱములచే దాఁటించి, చీకటిని తరుముచు, ఏడు కులపర్వతములను లోకమునకు కన్పింప జేయుచు, కనగోల యనెడు బెత్తముతో సూర్యునిరాక తెల్పు ప్రతిహారియైన యనూరుడు మీ యఘముల దొలగించుత. 57

ఉ. పగ్గము లౌ నటం చరుణ వారుణపాశము లంటఁబోకుమా
యెగ్గిది యేకచక్రమని కృష్ణునిచక్రము ముట్టఁబోకుమా
దిగ్గున నెన్మిదౌ తగును దేవహయం బనఁబోకుమా యటం
చగ్గముగాఁ బరోపకృతి కర్కుఁడు దిద్దినవాఁడు మీ కగున్.

తా. తనకు రథము తోలుటకు తగిన సాధనసామగ్రి యితరులనుండి గ్రహింపకుండ సూర్యుడు తన సారథియైన యరుణుని వారించుచున్నాడు. పగ్గములు సరిగా లేవని వరుణుని పాశములను గ్రహింపకుము. నీ రథమున కొకటే చక్రము గలదని విష్ణుమూర్తి చక్రము నడుగకుము. నీ రథమున కేడు గుఱ్ఱములున్నవని ఎనిమిదవ గుఱ్ఱముకొఱకు ఇంద్రుని యుచ్చైశ్శ్రవము కోర కుము" అని వారించు సూర్యుడు మీకు శుభముల నొసగుగాక. 58

మ. పురుహూతా! కనుదమ్మి లొప్పె శిఖిదీప్తుల్లేవె యిచ్చోటఁ గా
సరము న్నిల్పుము తాతపాదనతికై సౌరీ సరే నిరృతీ!
వరుణా! చూడుము, మారుతాయుడితి తెల్పంబడ్డదో శ్రీదయీ
శ్వరమీశే యని వైపుతేండ్ల నను భాస్వత్సూతుఁ దేలున్
మిమున్.

తా. ఇంద్రుడా! నీ వేయికనుదమ్ములు క్షణమాత్రము వికసింపగలవు. అగ్నీ! నీ కాంతి యిక తగ్గును. యముడా! నీవు నీ వాహనమును కొంచెము మరల్పుము. నైరుతీ! నీ వల్లే చూచుచుండుము. వరుణుడా! ఈ గుఱ్ఱములను నీటిచే తడుపుము. వాయుదేవుడా! గుఱ్ఱమునకు జవసత్త్వముల నిమ్ము. కుబేరా! శివునకు నమస్కరింపుము- అని అష్టదిక్పాలకులను హెచ్చరించు అనూరుడు మీకు మేలు చేకూర్పుగాక. 59

చ. బడలఁడు దప్పి లేదలఁత బట్టదు మైమఱువండు పాంథుఁడై
మిడిమిడి యెండ బగ్గుమని మీఁదఁబడం జగమెల్లఁ గ్రుమ్మఱన్
సడలఁడు పచ్చగుఱ్ఱముల చాలను రమ్యవనంబు పట్టి యీ
తఁడు రవిసూతుఁ డీప్సిత పదార్థములం గృప మీకునిచ్చుతన్.

తా. తీవ్రములైన సూర్యకిరణములు దాకియు నెవడు బాటసారివలె మూర్ఛ జెందడో, ఎవడు దప్పినను తన దేహము సరిగా నుంచుకొనునో, ఎవడు వాడికిరణములచేత నోరెండకుండ నుండునో, అట్టి సూర్యసారథి మిమ్ము బ్రోచుగాత. 60

(సూర్యకిరణముల వేడికి మానవులకు పై యనుభవములు గలుగును.

ఉ. తీరిన గంగలో నిసుకతిన్నెల దూరిన డెక్కలాడక
మ్మేరువుకందరంబు లను మెట్టుల మ్రొగ్గినఁ గాళ్లు తొట్రిలన్
మీరిన పచ్చరాగరిక మేయఁగ సూర్యుగుఱ్ఱాలు నిల్వ సొం
పూనఁ జలోచలోజవిది హుమ్మను నగ్రగుఁ డేలు మిమ్ములన్.

తా. ఆకాశ గంగాతీరపుటిసుకలో గుఱ్ఱముల డెక్కలు కూరుకుపోవుచున్నవి. మేరుపర్వత శిఖరముల కాళ్లు జాఱుచున్నవి. దూర్వాంకురములుగల స్థలములోయని మరకతములుగల స్థంభముల నాగుచున్నవి. అట్లు గుఱ్ఱముల వేగపు నడకను నదలించుచు, హుంకారము సేయు ననూరుడు మీకు శ్రేయము చేయుగాత. 61

రథవర్ణనము

ఉ. రీకుగఁ బ్రాగ్గిరి న్వెనుక డెక్కలయంచుల నిల్వ తొమ్ములన్
జౌకుమొయిళ్లు మేనులను సాచక యెత్తిన శబ్దహీనమై
ప్రాకెడి చక్రముం గలిగి పాఱ ననూరుఁడు లేచి మ్రొక్కినన్
వీకున సంతరిక్షమున వే జను సూర్యునితేరు మీకగున్.

తా. బలిసిన తొమ్ములచే మేఘములను గ్రుమ్ముచు, గొరిజ లాధారముగా నిలుపబడియున్న యశ్వము లొక్కమారు రథము కదలించుటచేత అనూరుడు

వెల్లకిలబడి సూర్యునికి నమస్కారము గావించుచున్నాడు. అట్టి రథము మీకు మేలు చేయుగాత. 62

ఉ. అంతొాటి చిమ్మచీఁకటుల నార్చు కరంబులు వేయి గల్గు భా
స్వంతుని మోయలేక శ్రమబట్టు మరుత్తుల నక్కడక్కడన్
వింతగ మెత్త లార్తురని వేఱఁగ వేఱుఁగ నేర్పరించు న
త్యంత పటుప్రభావ జగదక్షరథంబు శుభంబు మీ కిడున్.

తా. చీకటిని నిశ్శేషముగా పోగొట్టుటకు వేయికిరణములు ధరించిన సూర్యునికి స్థానమై, సప్త వాయుమండలముల నధిగమించిన సూర్యరథము మీ పాపముల బాపుగాత. 63

మ. మరతాశ్వైన మహాహాలంబొడువ నాఁ బ్రక్క ల్వడంబ్రాఁకి వా
ర్ధరముల్ తక్కలుగా నసూరుని వధిం బ్రప్రీతుఁ గావించి యా
హరి యేరీతిఁ దలంచునట్లు చని తార్క్ష్య ప్రక్రియం బోవు భా
స్కరుతే రెప్పుడు మిమ్ము బాపచయముల్ చక్కాడి
రక్షించుతన్.

తా. ఏది గమనవేగముచేత తన సారథికన్నయైన గరుత్మంతునివలె నొప్పి, అనూరునకు సంతోషము గలిగించుచున్నదో, ఏది మేఘమండలము చీల్చుకొని పోవునపుడు తెక్కలుగలఁ గరుత్మంతునివలె నొప్పుచున్నదో, అట్టి రవిరథము మీకు కాంతి నొసగుగాత. 64

చ. నడచుటుకుందనాన నొకనాఁటను దీర్ఘ జగంబు చుట్టుచున్
గడు బరువై సుమేరువుశిఖన్ మణికోటుల నుగ్గునేయుచున్
బుధమికి క్రీఁదఁ గొంతపడి భూర్యపరాద్రిని కొంత నేపు దా
నడుగున మందు సూర్యరథ మాపద లెల్లెడ మీకుఁ బాపుతన్.

తా. ఏది ఒక్క పగటికాలమునందే మేరుగిరిని చుట్టి ముజ్జగముల నాక్రమించుచున్నదో, ఏది పూజ్యమైన దిక్కులతో సంబంధము గల్పించుచున్నదో, దేనినడక యింతమాత్రమని నిర్ణయించుటకు వీలులేదో, అట్టి సూర్యునిరథము మీ దోసగుల తొలగించుగాక. 65

ఉ. దౌలకుఁ దూలుఁ గాంతి చెడి తారు గ్రహంబులు కేతనాంబ రాం
దోళితుఁడై చనున్ శశి, విధుంతుఁడున్ గ్రసనేచ్ఛ వెంట రా
మూలుఁగు జక్రముల్ హరులు బుట్టిన గాంగజలంబు ప్రీలు వి
ల్లోలి దలిర్చు భాస్కరరథోత్తమయానము లేలు మిమ్ములన్.

తా. ఏది తేరినాగ తాకటచే చీల జారి గ్రహమండలము చెల్లాచెదరు గావింగుచున్నదో, ఏది రాహువునకు విష్ణుచక్రమను వెఱపు గల్గించుచున్నదో, ఏది తమ టెక్కెములగాలిచే చంద్రుని గడగడ వడకించుచున్నదో- అట్టి రవి రథము మీకు సంతోషము గూర్చుగాక. 66

ఉ. కాదిని దార మక్షమునఁ గంకణఘోరముఁ గట్టి కంబమం
దోడక ధూప మిచ్చి విరులొయ్యనఁ గూబరమం దమర్చి మే
ల్జాడఁ బటీరగంధమునఁ జక్రము మెత్తుచు సిద్ధభామినుల్
వేడుక మింట మ్రొక్కెడి రవిప్రభుతే రఘభేది మీకగున్.

తా. ఏ రథము చీలను సిద్ధస్త్రీలు, పసుపుతోరములతో ప్రొద్దుట నర్చింతురో, ఏ రథచక్రములను వారు గంధముతో నలంకరింతురో, అట్టి అంశుమాలి రథము మీ కనంత సౌఖ్యముల నిచ్చుగాత. 67

ఉ. ప్రక్కల నెక్కుడై తురగపద్ధతి లేచు పసిందిదుమ్ముతోఁ
జక్కఁగ నెప్పుడుం దిరుగు చక్రము నేములలోఁతు పాఱుచున్
విక్కిన మేరువందుఁ దనవేఁడిమి నింకిన దిన్నెలౌ సుధా
ఖుక్కులయేఱు నాఁ దగిన పూషునిరథ్య యొకండు మీ కగున్.

తా. ఏది చెడలునన్ను దిరుప్రక్కలను బంగారురజము చల్లుచుండునో ఏది తన వేడిమిచే మేరుగిరిపై దీపించు ఆకాశ గంగాజలములను చల్లుచు, ఆ శిఖరమును తెల్లగా చేయుచున్నదో, అట్టి సూర్యరథమార్గము మీకు శోభనము లిచ్చుగాత. 68

ఉ. మ్రొక్కఁగవచ్చు దేవగణముఖ్యుల దాలది త్రోవగాఁగ నా
చుక్కలు చక్రఘట్టనను జూర్ణముగా నది దుమ్ముగాఁగ బల్

పెక్కొను వాజిహేష దివి నిండిన నేమిరవంబుగాఁగ మి
న్న క్కుతలంబుఁ బోలఁగ నొనర్చిన యర్కు రథంబు
మీ కగున్.

తా. ప్రాతఃకాలమున నమస్కరించుచున్న దేవతల శ్రేణి మార్గము చూపగా రథవేగమున పొడియైన నక్షత్రముల ధూళితో, చక్రము చుట్టునున్న పట్టాధ్వనితో భూమియందువలె ఆకాశమునందును సంచరించు నరుణుని యరదము మీకానందము గల్గించుగాక. 69

ఉ. జానగు దేవయానముల చాలున వచ్చి ద్యుషద్వితానముల్
పూని, నమో యన న్వడినిఁ బోవుచుఁ గానక సైకతంబులన్
మానగు గంగ మెల్ల జన మంథనమందిరమందుఁ బారిజా
తా నుపమానసూనముల నావిన భానురథంబు మీ కగున్.

తా. వందనము చేయుటకు వచ్చిన బృందారకశ్రేణులు సమర్పించు పూవులు, ఆకులు గలదియై, ఆకాశ గంగాతీరమున నతి త్వరిగతి గలదియై మందరనగరముల బోలిన మందరశైలముల మందమందగతి నడచు సూర్య స్యందనము, మీకు శుభములను చేకూర్చుగాక. 70

చ. హరిహరులన్ సదృక్షపతి యక్షములన్ మఱి చక్రి చక్రమున్
సురలు సురంహ మల్ల యరుణు న్వరుణుండును స్థాణు
స్థాణుఁడున్
విరివిగఁ గూబరంబునఁ గుబేరుఁడు గొల్వఁగ నిత్యయుక్తి మై
పరహితవృత్తి మెచ్చు ఖరభానువిస్యందన మేలు మిమ్ములన్.

తా. దేని చక్రమును విష్ణువు స్తుతించుచున్నాడో, దేని యశ్వములను ఇంద్రుడు శ్లాఘించుచున్నాడో, దేని టెక్కెమును శివుడు పొగడుచున్నాడో, దేని యిరుసును చంద్రుడు స్మరించుచున్నాడో, దేని నొగను కుబేరుడు స్తుతించుచున్నాడో, సురసమూహము దేనిని స్తోత్రము చేయుచున్నదో అట్టి సూర్యరథము మీకు నుల్లాసము గల్పించుగాక. 71

మ. నయనాహీనుఁడు మూలమం దలరఁగా నాకౌకసుల్ పాదముల్
నియతిం గొల్వఁగ నెంతయున్ బలిహరుల్ శీఘ్రంబ లాగన్ మహా
వియదంభోనిధిలోన మంథరము నా వింతై కడుం బొల్చు న
వ్యయ రత్నంబు రథంబు తుల్యమగు భాగ్యం బిచ్చి మి మ్మేలుతన్.

తా. ఏది మందరనగమువలె ఆకాశమను నంభోధియందు దిరుగుచున్నదో, ఇంద్రుడును బలిచక్రవర్తియు దేని నెల్లప్పుడు పొగడుచుందురో- అట్టి మందరాద్రివలె నుండు నంశుమాలి రథము మీకు సకలసంపదల నొసంగు గాత. 72

మండల వర్ణనము

చ. పగటికి బీజమున్ తిమిరబాధక మక్షికి సంజనంబు ము
క్తిగవిని, ముజ్జగాలఁ దగు దీపము లొక్కటియైన ముద్ద వా
న గురియు హేతు వబ్ధి రశనారసపానము పెద్దచెంబు పే
ర్మి గలుగు సూర్యమండలము మీకుసుఁ గోరిక లిచ్చుగావుతన్.

తా. ఏది చీకటిని పోగొట్టి లోకమునకంతకు దృష్టి ప్రసాదించునో ఏది నేత్రములకు ప్రకాశమిచ్చునో, ఏది యోగులు ప్రవేశించుటకు ద్వారమో, ఏది భూమియందలి జలముల గ్రోలు పాత్రమో అట్టి అతులమై, అమేయమై, తేజస్సులకు తేజస్సైన మండలము మీకు కల్యాణముల నిచ్చుగాక. 73

చ. చెలియలికట్ట మీఱి పడు సింధువునీటియమై సగంబు ము
న్నలమిన పెద్దచుక్కలకు ద్వారనభం బయి కొంచెకొంచెమై
పొలుచు వసంతు మోమునను బొట్టయి చీఁకటిగొట్టి ప్రాగ్గిరిన్
గలికితురాయి యైన దిననాథుని బింబము మీకు మేలిడున్.

తా. సముద్రమునకు వేలవలె, అనగా హద్దువలె నుండి శుక్రాది యితర గ్రహములను మినుకుమినుకు మనునట్లు చేయుచు, ఉదయాచల శిఖరమునకు

శిరోమణివలె, నత్యధికప్రభతో ప్రకాశించు సూర్యమండలము మీ దురితములను పోగొట్టుగాక. 74

ఉ. మేలిమికొండకుందనము మీఁదను జెక్కిన కెంపు నీలిమం
దేలిన నల్వకల్వలకు దిమ్మెకుఁ జుట్టును ప్రీలు జూలునుం
గాలము పేరి వ్యాళము ఫణామణియై, ఘనమై, సదా జగ
జ్జాలము మండనంబగు త్విషాంపతిమండల మేలు మిమ్ములన్,

తా. ఏది తామరపూవు కాంతులతో పుటమార్చిన యట్లు ఉదయశైలము కాంతులను వెలార్చుచున్నదో, తామరలయందుండెడి తుమ్మెదలవలె ఏది నల్ల కలువల చాయలను విస్తరింప జేయుచున్నదో, ఏది దినముఖమున పూజింప దగిన దొడ్డమాణిక్యమైనదో, ఏది విశ్వమునకు నేకైకముగా సంపూర్ణభూషణ మగుచున్నదో, అట్టి సూర్యమండలము మీ పాపములను ఖండించుగాక. 75

ఉ. రేదొరరూపు సున్నయగు రిక్కల కేరును దిక్కులేరు దా
మోదర కౌస్తుభంబు చెడు నోటమిపాలగు నగ్గి కల్ల లం
బోదరుతండ్రి చూ పడఁగు నొప్పుగ దీనిప్రభల్ తమంబులన్
భేదిలఁ జేయునట్టి రవిబింబము సేయు మిముం బునీతులన్.

తా. దేని యుదయమువలన చుక్కలకు రాజైన చంద్రుడు కాంతి హీనుడగుచున్నాడో, శివుని శిరస్సునందున్న చంద్రుడు ప్రకాశింపడో, విష్ణువు వక్షస్థలమున కౌస్తుభము కాంతి నీయదో అగ్నిహోత్రము తేజస్సులో నుండదో అట్టి సూర్యమండలము మీ కభ్యుదయము ప్రసాదించుగాక. 76

చ. తొలుతను తూర్పునం బొడిచి తూరుపుపేర్దిశ కిచ్చి రెండు జా
ములతరి బగ్గనం దివసముం బొనరించుఁ గ్రమమ్మగం జగ
మ్ములఁ దపియింపఁ జేయు మది ప్రోచును జీవన మొచు
పుట్టువున్
గలుగఁగఁజేయు నిట్టి దిననాథునిబింబము ముక్తి మీ కిడున్.

తా. ఏది ఇంద్రునిదైన తూర్పుదిక్కున తొలుత ప్రకాశించుచున్నదో దేనివలన ప్రాగ్దిశ అను నామము సార్థకమగుచున్నదో, ఏది విస్తరించిన దినము

తేజముచే కాంతిమంతమగుచున్నదో, ఏది జగమునకు ప్రాణమైయున్నదో, ఏది జగత్సృష్టికి హేతువును రక్షణయు, పోషణయు నగుచున్నదో అట్టి రవి మండలము మీకు మోక్షము నొసంగుగాక. 77

చ. గలగల యెండునేలల యగుం జలధుల్ కులపర్వతంబులున్
దిలతులనంబులై నలుగు దిట్టపుఁ గాఁక యుగావసానవే
ళల నని లోకరక్షణపరాయణత న్నిఖిల ప్రభావళుల్
మెలపక వెల్గుమాత్ర మిడు మిత్రునిబింబము మీ ముదం
బిడున్.

తా. ప్రళయకాలమున సముద్రము లింకిపోవును. కులపర్వతములు పెల్లిపోయి తిలప్రమాణము లగును. అట్లు కాకుండ ప్రతిదినమును జగమును రక్షించు రవిమండలము మీకు శ్రేయము లిచ్చుగాక. 78

చ. చెరువు వియత్తలం బడును చీఁకటి తృప్తికి వచ్చునట్టి బం
భరములపాళి రాహువునుఁ బత్రము పత్ర మితారుణాభలా
యరుణునిశోభ లిట్టి దగునట్టి సహస్రదళంబుగాదె భా
స్కరు ఘనమండలం బిది సుసంగతి మీకును మంగళం బిడున్.

తా. ఆకాశ మను బావిలో చీకటి యను బురద చీల్చుకొని తేకులచే వికాసము చెంది, మూగిన తుమ్మెదలు రాహువువలె నొప్పగా నుండు రవి మండలము మీకు కల్యాణముల నిచ్చుగాత. 79

చ. పురహరునేత్ర మయ్యు నెఱపు న్నిరవద్యతఁ గామపూర్తి సం
సరణ సముద్రనావ యయి జౌకదు గాలికి నెల్ల వేళలం
దిరిగియు నభ్రమంబు జగతిం భ్రమనాశి విరుద్ధకార్యమై
సరసము సూర్యమండలము శాశ్వతసౌఖ్యము మీకు నిచ్చుతన్.

తా. శివుని మూడవనేత్రమయ్యు మన్మథుని దహింపదు సరిగదా కామము నభివృద్ధి చేయును. సంసార సముద్రము దాటించు ఓడయయ్యు గాలికి చెదరిపోదు. తిరుగుచున్నట్లు కనబడుచున్నను, స్థిరముగా నుండును.

ధ్వంసక్రియ చేసినను నూతన సృష్టి చేయును. అట్టి సూర్యమండలము మీకు శోభాయమాన మగుగాక. 80

ర వి వ ర్ణ న ము

చ. శ్రితవిధులై బుధుల్ శ్రుతుల సిద్ధులు గీతిని సౌరగాతలున్
జతురతఁ జాటు గర్భముగఁ జారణులా స్వతబుద్ధియాతుధా
నతతి ముహుర్ముహుర్నుతఘనాహులు సార్ఘ్యము సాధ్యులున్ మహా
వ్రతనియతిన్ ముముక్షువులు పక్షతఁ గొల్చు నవాద్రి మీకగున్.

తా. సిద్ధులు సిద్ధాంతవాక్యముల చేతను, విబుధులు వేదవాక్యముల చేతను, చారణులు చాటువుల చేతను, గంధర్వులు గీతముల చేతను, బ్రాహ్మణులు ప్రాతఃకాలమున అర్ఘ్యములతోడను, రాక్షసులు మనోనిగ్రహముతోడను నెవని స్తుతింతురో అట్టి సూర్యుడు మీ యఘముల నడగార్చు గాక. 81

ఉ. చెంగట నంగుగా వెలుఁగు చిచ్చులకొల్మినిఁ గాచి కాచి వె
ట్టంగతిమ త్తురంగఖురటంకముల న్వడిఁ గోసి కోసి ని
స్సంగ రథాంగసంభ్రమ లసన్నికషాప్తిని గీసి గీసి ము
ద్యంగుల మేరువుం దిరిగి వన్నియగట్టు నినుండు మీ కగున్.

తా. బంగారము పరీక్షించుటకు మూడు విధములు గలవు. 1. పుటము పెట్టుట 2) కొంచెము ఖండించి పరీక్షించుట 3) ఆకురాతి యొరపిడి.

ఎవని కిరణముల తీవ్రతచే. బంగారు పర్వతము (మేరు పర్వతము - సూర్యుడు దానిచుట్టు పర్యటించును.) పుటము పెట్టినట్లయినదై, రథాశ్వముల గొరిజల తాకుడుచే, పైకి పెట్లుచున్న ముక్కలు గలదై, రథచక్రముల యొరపిడి - యను మూడు పరీక్షలకు లోనగుచున్నదో అట్టి రవి మీకు నభ్యుదయములు ప్రసాదించు గాత. 82

ఉ. బంగరుతమ్మి గంగఁ బ్రతిబింబ గనువాడదు నందనంబునన్
దుంగు సుమాళిలక్ష్మి కడు దోడదు నెండదు మేరుశృంగముల్

రంగు లెసంగుగాని చెదరంగఁ గరంగవు సత్కృపాప్తి ని
బ్భంగిని మార్దవంబు గలభాగ్య మహమ్ము నినుండు మీకగున్.

తా. చాల వేడి గలవియయ్యు సూర్యకిరణము లాకాశగంగ నీటిని నింకజేయవు సరికదా, అందలి కమలములను వికసింప జేయును, అట్లే చెక్కు చెదరకుండ నందనోద్యానమును ప్రకాశింప జేయును - మేరుగిరి బంగారు శృంగములు నెవ్వని తెల్లనైన కాంతిచేత తెల్లబడవో అట్టి సూర్యుడు మీ కాయురారోగ్యము ప్రసాదించుగాక. 83

ఉ. చీకటి నొక్కదానిన గ్రసింపదు కల్మష కిల్బిషంబులన్
నూకునుఁ దమ్మిమాత్రమ వినోది నొనర్పదు భక్తబోధన
శ్రీకము కేవల మ్మహిమ చేయదు శ్రేయముగూర్చు నుద్యమం
బేకము పూనియుం బను లనేకము సేయు నినుండు మీ కగున్.

తా. ఎవ్వడు కేవలము చీకటిని నశింప జేయుటయే గాక - పాపములను పోగొట్టుచున్నాడో, ఎవడు కిరణముల తాకుడు వలన, తామరలను కాంతిమంతము చేయుటయే గాక తనయడుగు దామరల మ్రొక్కు వారిని తేజోవంతులుగా జేయుచున్నాడో, ఎవడు, పగటికి కర్తయగుటయే గాక, మోక్షమునకు కర్త యగుచున్నాడో, ఆ భానుడు, మీకు, నిరంతర శుభములు చేకూర్చుగాక. 84

చ. పరవశవృత్తి చెయ్వుడిగి ప్రక్కలఁ బండి నిరాశ నూర్చి యే
దరిఁ గనఁ జీఁకటై నెగులు దాల్చినయట్లు జగంబుఁ జేయుచున్
మఱియొక లోక మభ్యుదయమాన్యము నేయఁగఁబోవునట్టి భా
స్కరుఁడు శుభక్రియాకలన సంతసము న్మిముఁ బ్రోచుఁ
గావుతన్.

తా. ఏ సూర్యుడు లేకపోయిన యెడల - ఉదయింపని యెడల లోకము చైతన్య రహితమై మట్టిపెల్ల వలె బడియుండునో మంచము పట్టి చేష్టలు దక్కి, బ్రదుకుదునో, బ్రదుకనో యను సందేహము గల మానవుని

వలె జగము పడియుండునో, నలుదిక్కులను కటిక చీకటి గ్రమ్మినట్లుండునో అట్టి సూర్యుడు మీ కవారైశ్వర్యముల నిచ్చుగాత : సూర్యు డుదయింపనిచో లోకవికాసమే లేదని భావము. 85

చ. నిలుకడ లేదు లోకగతి నిల్చును దత్పరిపాలనంబునన్
వెలుగున లోకదృష్టి మిఱుమిట్లగు లోపలిదృష్టి మేలగున్
బలితపు లోకతాపమగు మౌనుల నిర్వృతి కారణం బగున్
లలి నిటు ద్రాగ్గిళాధికవిలాసుడు భానుడు మీకు మేలిడున్.

తా. ప్రపంచమున కంతకు కాంతిని ప్రసాదించుటకు నాతడు తిరుగుచునే యుండును - కాని స్థిరముగా నుండును. జనులు చూచుటకు దుర్నిరీక్ష్యుడుగా నుండును కాని, భద్రములను గలిగించును. అతడు మనుజులను తపింప జేయును, అయినను ముక్తి నిచ్చును. అట్టి సూర్యుడు మీకు సంపద లొసంగు గాత. 86

ఉ. కాలము దప్పవాఱయిన కాఱులు పండు సువృష్టి జేలు దే
వాళి మఘంబులం దనియు నప్పవమానుడు వీచు జుక్కలున్
దూలవు, మోచు నద్రు లిల దోయధిమేరను మీఱ దాళలున్
మేలగు నిట్లు ముజ్జగము నిల్పు దివాకరు డేలు మిమ్ములన్.

తా. ఋతువులు తప్పక క్రమముగా వర్తిల్లును - వానలు సకాలమున వర్షించును - దిక్కులు చెక్కుచెదరక నిలచును - కులపర్వతములు కదలక యుండును - ఇట్లు ముల్లోకములను స్థిరముగా నిలిపిన తీవ్రాంశుడు మీకు తేజస్సు నొసగు గాత. 87

ఉ. చక్కనిచుక్క బ్రక్కనిడి శంభుడు గ్రుమ్మఱు వెండి
కొండపై
నక్కడలి న్మురారి యహియందు సుఖంబుగ నిద్రబోవు దా
నక్కమలాసనుండు దినమంతయు జిత్తనిరోధ మూను బెం
పెక్క నితండు ముజ్జగమునేలగ నీ రవి మిమ్ము బ్రోచుతన్.

తా. కైలాసమున శివుడు అర్ధనారీశ్వరుడై సుఖముగా నుండును. పాల సముద్రమున శేషశయ్యపై విష్ణువు హాయిగా నుండును. కాని ఎవడు, ఒక్క క్షణమైనను విశ్రమింపక, లోకరక్షణకొఱకు ఉదయము మొదలు సాయంకాలమువఱకు తిరుగుచుండునో, అట్టి సూర్యుడు మీదొసగులు తొలగించుగాక. 88

ఉ. బింబము ఋక్కులై, లసదభీశులు సామములై యణుస్థితిన్
బింబము నొందువాఁడు మహనీయయజుశ్రుతియై త్రయీమయా
డంబరమూర్తి యంచు నెదుటం బడి వైదికులెల్ల మ్రొక్క స్వ
ర్గం బపవర్గ మిచ్చు గ్రహరా జొసగున్ సిరి మీకు నిత్యమున్.

తా. సూర్యబింబము ఋగ్వేదము- కాంతి సామవేదము, సూర్యమండలాంతస్థుడైన పురుషుడు యజుర్వేదము. ఇట్లు త్రయీమూర్తియై స్వర్గాపవర్గములను ప్రాణికోటిని కటాక్షించు సూర్యుడు మిమ్ములను రక్షించుగాక. 89

శా. అయ్యల్ లోకహితప్రచారులు సురేంద్రాదుల్ సుతుల్ దైత్యులున్
ప్రయ్యల్ సేసిన జోదు లయ్యదితి కెవ్వారున్న మౌనివ్రజం
బయ్యాదిత్యపదంబు వీని కగుఁగా కంచు న్నుతుల్ సేయు న
క్షయ్యప్రాభవుఁడైన సూర్యుఁడు సమస్తశ్రీలు మీకిచ్చుతన్.

తా. అదితి సంతానమగు దేవతలందఱు నెవని సేవించి సూర్యుడాదిత్యుడను శబ్దమును సార్థకము చేయుదురో - సమస్త మునిగణము నెవని సంతతము స్తుతించుచుండునో, అట్టి సూర్యుడు మీకు శుభప్రారంభముల్గూర్చుగాక. 90

చ. వెలుఁగున మంటిమేలిమియు వృష్టిజలాకృతి సంస్కృతి న్మహా
నిల తనువుష్టిమన్ జగతి నిప్పుమెయిన్ మదిఁ గోర్కెలిచ్చియు
జ్జ్వలలితమూర్తియున్కి మినుబాయయు దర్శనుఁ జంద్రు రూపు ని
ట్లలరి స్వమూర్తితో నెనిమిదౌ శివలీలల ప్రొద్దు మీ కగున్.

జిక్కఁడు దేశకాలముల చేతికి వానిన లోఁగొనున్ సదా
యిక్కతనం బ్రదిలోకహితుఁ డౌ నుతుఁ డా తపనుండు మీ
కగున్.

తా. ఒక ద్వీపమున నెండ కాయుచుండగా, మఱియొక ద్వీపమున వెన్నెల కాయుచుండును. దేశ కాలములు సంధ్యాద్యవస్థా విశేషములు, ఎవనికి వశమైనవో, ఎవడు తన పాలనాసామర్థ్యముచేత లోకమునకంతకు హితము గావించునో అట్టి సూర్యుడు మీ కహరహము శోభనల నొసగును. 97

ఉ. వ్యగ్రము లగ్ర్యసుగ్రహభహోరిగురుల్ సముదగ్రలీలఁ బ్ర
త్యగ్రము లీషదుగ్రములు నౌ నురుగోవుల గోవు గౌరతా
భాగ్రతిఁ బ్రాగ్గిరి న్నిలచి ప్రాచి సరాగసురాగగా, దినం
బగ్రమునందుఁ జేసెడి గ్రహాగ్రణి మీ కగు నగ్రగస్థితిన్.

తా. ప్రాతశ్శైలమున నుదయించి, వడివడిగా లోకముల నెల్ల పర్యటించుచు, చంద్రాదిగ్రహములను వెలవెల బాఱజేయుచు, మేరుగిరి శిలలకు పసుపువన్నె నాపాదించుచు జగచ్ఛ్రేయము గలిగించి, ఎవ డేకైకముగా వెలుగొందుచున్నాడో, అట్టి గ్రహరాజగు సూర్యుడు ఘోరమగు మీ పాపములను రూపుమాపుత. 98

ఉ. వేదగురుండు పద్మజుఁడు విష్ణుఁ డజేయుఁడు శూలి శంభుఁడున్
శ్రీదుఁడు యక్షుఁ డయ్యముఁడు మృత్యువు పావకుఁ డగ్ని
యంచు దీ
ద్ధాదిపదంబు లట్లని సుధాంధులకుం బడెనంచు నామమ
ర్యాదలు సార్థకంబుగఁ దనంత వహించిన ప్రొద్దు మీకగున్.

తా. సామవేదమున కుత్పత్తికారణము బ్రహ్మ-బ్రహ్మ. మధువైరి యగు విష్ణువు అజితుడు. జడముడి దాల్చిన మహాదేవుడు శంకరుడు. మృత్యువు కాలుడు. అలకాధిపతి ధనదుడు. జాతవేదుడు, పావకుడగు అగ్ని - అని యిట్లు

అమృతభోక్తలగు దేవతలకు, క్రియాగుణములు లేకయే దిత్థుడు-దవిత్థుడు అను నామములు కేవలము సాంకేతికములు మాత్రమే యగుచున్నవి కాని, దేవతల నామములలో గుణములను, సార్థకము చేయు నామము గలవా డొక్క సూర్య భగవానుడే. అతడు మిమ్ము నెల్లప్పుడు రక్షించుగాక. 99

చ. చుట్టము పక్కముం గురువు చూపును గాపును జ్ఞాతి జ్యోతియున్
పట్టగు ప్రాణదాతయును భ్రాతయు తల్లియుఁ దండ్రియున్ సదా
పెట్టనికోటయై సకల పృథ్వికి నన్నము నీళ్ల నిచ్చుచున్
దిట్టపు వెల్గులం దనరు దేవుఁడు మీకిడు వాంఛితంబులన్.

తా. దైవమో, గురుడో, తండ్రియో, స్నేహితుడో, చుట్టమో, కనువెలుఁగో, రక్షకుడో యని పరిపరి విధములుఁగా నెవని సర్వజనులు భావింతురో, అట్టి సర్వకాలోపకారి యగు సూర్యుడు మిమ్మును నిరంతరము బ్రోచుగాక.100

చ. నలుబదిమూఁట, నాటిఁట, గనం బదిరెంటనుఁ బద్నకొంట బెం
పలరఁగ నెన్మిదింట, నిరు పంక్తుల తేజము వాజులున్ హయ
మ్ముల నదలించువాని రథమున్ ఘనబింబము సూర్యదేవునిన్
దెలియుగ నమ్మయూరుఁడు నుతించిన శ్లోకశతమ్ము మీకగున్.

చ. పొలుపుగఁజేసె లోకహితబుద్ధి మయూరుఁడు నూఱుశ్లోకముల్
చెలువగు భక్తితోఁ బఠనచేసిన పుణ్యుఁడు ముక్తపాపుఁడై
బలధిషణాయువుల్ చదువు భాగ్యము సత్కవితార్థ పుత్రభా
క్కలన నరోగతామహిమఁగాంచును సూర్యుననుగ్రహంబునన్.

తా. మయూరుడను కవి భక్తిపరతచే రచించిన యీసూర్యస్తోత్రము నూఱు శ్లోకములను నెవరు ప్రతినిత్యము పఠింతురో, వారికి ఆరోగ్యము, కవిత్వము,

సంపద, బలము, తేజస్సు, ఆయుర్వృద్ధి, విద్య, ఐశ్వర్యము, ధనములతో సూర్యలోకప్రాప్తి చేకూరును. 102

దాసు శ్రీరామవిరచిత సూర్యశతకము సంపూర్ణము.

Sri Surya Satakamu **Rs. 4/-**

BY:

Mahakavi DASU SREERAMULU

మహాకవి దాసు శ్రీరాములుగారిచే రచింపబడిన

ఇతర ప్రచురణలు

తెలుగునాడు	రు. 2-00
అభినవ గద్యప్రబంధము	రు. 2-00
శ్రీ దేవీ భాగవతము	రు. 60-00

MAHAKAVI DASU SREERAMULU SMARAKA SAMITHI

3-4-885/A, Barkathpura, Hyderabad-27.